

2వ పేజీలో...

# నెట్‌జీరో సిటీగా

# ఫ్యూచర్ సిటీ నిర్మాణం

**డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడి**

నెల్లూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి15 :అప్పులు చేస్తేనే సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి వచ్చిందని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. నెల్లూరు జిల్లా కందుకూరులో మాట్లాడిన ఆయన.. రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది.. అప్పులు చేస్తేనే కానీ సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఒకప్పుడు వ్యవసాయానికి పంజాబ్ ఎంతో ప్రసిద్ధి చెందింది.. పురుగుమందులు విచ్చలవిడిగా వాడడం వల్ల అక్కడ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన చెందారు. చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు.. రాబోయే రోజుల్లో క్యాన్సర్ విస్తృతం కానుంది.. ఇప్పటి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలని హెచ్చరించారు.

- -సేంద్రియ వ్యవసాయానికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- -రసాయన ఎరువుల వాడకంతో క్యాన్సర్ ముప్పు
- -చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీకి ఏర్పాట్లు
- -నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు



2వ పేజీలో...

# అప్పులు చేస్తే తప్ప

# సంక్షేమ పథకాలు సాగేలా లేవు



**-అమెరికాలో 10 వేల మంది -కార్మికులను తొలగించిన**

# ట్రంప్ సర్కార్

**వాషింగ్టన్ :** అమెరికాలో ఉద్యోగాల కోత మొదలైంది. ప్రభుత్వ ఖర్చులను తగ్గించుకోవంలో భాగంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన సలహాదారు, డోజ్ చీఫ్ ఎలాన్ మస్క్ నిర్ధాక్షిణ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే 75 వేల మందికి స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేయాలని ఆదేశాలు జారీచేసిన ట్రంప్ సర్కార్.. తాజాగా వివిధ ఏజెన్సీలలో పనిచేస్తున్న 9500 మందికిపైగా కార్మికులపై వేటు వేసింది. తొలగింపునకు గురైనవారిలో ఫెడరల్ భూముల వ్యవహారాలు చూసే కార్మికులు, మిలిటరీ ప్రముఖుల కేర్‌లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు.

2వ పేజీలో...

- -త్వరలో టీపీసీసీకి కొత్త ఇంచార్జులు
- -స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ
- -మంత్రివర్గంలో సామాజిక సమీకరణాలు
- -రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ చర్చలు

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి15:** తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ పార్టీ అధినాయకత్వంతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో పాటుగా.. మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పైనా రేవంత్ పార్టీ ముఖ్య నేత రాహుల్ తో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.



2వ పేజీలో...

# ఆసక్తిరేపుతున్న

# సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన

- అసత్యాలతోనే పరిపాలన
- ఏడాదిలోనే ప్రజల్లో తీవ్రవ్యతిరేకత
- కుల గణన సర్వే అంతా తప్పుల తడక
- కాంగ్రెస్ పాలనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం



## కాంగ్రెస్‌ది అబద్ధాల

# ప్రభుత్వం

**నల్గొండ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి15:** గత ప్రభుత్వం మీద పదేళ్లకు వ్యతిరేకత వస్తే.. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ పాలన మీద ఏడాదికే వ్యతిరేకత మొదలైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. నల్లగొండలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సరోత్తమ్ రెడ్డి గెలుపు కోరుతూ శనివారం ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం అబద్దాలతోనే రేవంత్ ప్రభుత్వా న్ని నడుపుతున్నారని, అందుకే ఏడాదిలోపే ప్రజల్లో అపఖ్యాతి మూటగట్టుకున్నారని అన్నారు. కుల గణన సర్వేతో బీసీలకు అన్యాయం జరిగిందని, తాము ప్రశ్నిస్తే, దానికి సమాధానం చెప్పకుండా మోదీ కులం ప్రస్తావన తీసుకురావడం ఏంటని నిలదీశారు. మూడు స్థానాలు గెలవాల్సిందే..: రాష్టంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు సరోత్తమ్ రెడ్డి, మల్క కొమురయ్య, అంజిరెడ్డి పోటీలో ఉన్నారని.. వారిని ఉపాధ్యాయులు, మేధావులు, పట్టభద్రులు గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ మూడు నియోజక వర్గాల్లో పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని కేంద్రమంత్రి తెలిపారు. గతంలో గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీలు మండలిలో ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించేవారని, ప్రస్తుతం ప్రభుత్వానికి సలామ్ కొడుతున్నారని విమర్శించారు.




2వ పేజీలో...

- -బిసి నినాదంతో అడుగులేస్తున్న పార్టీలు
- -కులగణన సర్వే ద్వారా లబ్ది పొందాలన్న ఎత్తుగడలు

**నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 14:** స్థానిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ అందరిదీ బిసిల దారిగా మారింది. బిసిలపై గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రేమను ఒలకబోస్తున్నారు. 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బిసి బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో అన్ని పార్టీలది బిసి దారి కావడం గుర్తించాలి. దీంతో రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అన్ని పార్టీలు ప్రధానంగా బీసీ, వర్గీకరణ అంశాలపై దృష్టి పెడుతున్నాయి. రాష్ట్రమంతా కులగణన చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి.

## స్థానిక ఎన్నికలే లక్ష్యంగా

# రాజకీయాలు

డ్రోన్ల యుద్ధరంగాన్ని

## విప్లవాత్మకంగా

# మార్చేశాయి

2వ పేజీలో...



**కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ**

# కెసిఆర్‌పై

3వ పేజీలో...

## కక్షతో రైతులకు వేధింపులు

- -బనకచర్లపై అడుగులు పడుతున్న అడ్డుకోరా
- -గోదావరి జలాలు వృధాగా పోతున్నా పట్టించుకోరా
- -ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు






హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. ప్రభుత్వ అంకితభావం చాటిచెప్పడానికే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చు కున్నాం. రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికే కొన్ని నిర్ణయాలు

**మొదటిపేజీ తరువాయి...**

తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపునిచ్చాం. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈవీ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలను మరింత పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించాం. మూసీ సుందరీకరణ చేపట్టాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్తి రంగం ఆశించిన స్థాయిలో ఉంది. స్థిరాస్తి వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని భట్టి అన్నారు.

రీసైక్లింగ్ చేసే విధానాలను తీసుకువస్తున్నాం.. కందుకూర్‌లో 25 టన్నుల టన్నుల చెత్తను రీ సైక్లింగ్ చేసే ప్రక్రియను ప్రారంభించడం



అభినందనీయం అన్నారు.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యతను సర్పంచులు తీసుకోవాలి.. కంపోస్ట్ తయారు చేసేందుకు షెడ్లు కూడా నిర్మించాం.. గ్రామాల్లో చెత్త పేరు కోకుండా సర్పంచులు చూసుకోవాలి.. ఏ సర్పంచ్ బాగా చేస్తే వారిని ప్రోత్సహిస్తాం అని బాబు అన్నారు. మున్సిపాలిటీలలో మునిసిపల్ చైర్మన్ లపై ఆ బాధ్యత ఉంటుంది.. అందరికీ ర్యాంకులు ఇస్తాం.. రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ చేసే వరకూ కార్యక్రమాలను కొనసాగిస్తాం.. 30 ఏళ్ల ముందు నేను డ్రిప్ ఇర్రిగేషన్ పెడితే అందరూ ఎగతాళి చేశారు.. ఇప్పుడు అది సర్వసాధారణమైంది.. గతంలో ఐ.టీ. గురించి మాట్లాడా.. ఇప్పుడు ఏ.ఐ. గురించి మాట్లాడుతున్నా.. గతంలో ఉద్యోగాలు చేయమని చెప్పా.. ఇప్పుడు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుతున్నాను అన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు మారాయి.. గతంలో అందరూ రాగిసంగటి తినేవారు.. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు రూపాయల కిలో బియ్యం తీసుకువచ్చారు.. ఇప్పుడు తృణ ధాన్యాలపై ప్రజల ఆసక్తిని చెబుతున్నారు.. రైతులలో కూడా మార్పు రావాలి.. ప్రజల అవసరాలకు అనువైన పంటలను పండించాలని సూచించారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం కింద ఇంటి వద్ద విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు.. పేదరికం లేని సమాజాన్ని సాధించేందుకు అండగా ఉంటా.. పి 4 విధానాన్ని తీసుకువస్తున్నాం.. స్కిల్ డెవలప్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెడతాం అన్నారు చంద్రబాబు.. పొదుపు సంఘాలు పెట్టినప్పుడు కొందరు ఎగతాళి చేశారు.. ఆరోజు వేసిన విత్తనం ఈరోజు ఎంత ఎదిగిందో అందరూ చూస్తున్నారు.. గ్రామాల్లో డైరీ పరిశ్రమకు ప్రాధాన్యం ఇవ్వాలి.. ప్రస్తుతం జనాభా పెరగాల్సిన అవసరం ఉంది.. దీనిని బాధ్యతగా తీసుకోవాలి.. కొన్ని దేశాల్లో మనుషుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది.. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఈ ప్రాంతానికి నీటి సమస్య ఉండేది కాదు.. నదుల అనుసంధానాన్ని కూడా చేస్తాం.. విద్యుత్ చార్జీలు తగ్గించేందుకు సోలార్ ..విండ్ ఎనర్జీని తీసుకువస్తున్నాం.. ప్రపంచంలోనే ఉత్తమ విధానాలను తీసుకువచ్చి అమలు చేస్తాం.. కందుకూరి ప్రాంతంలో 18వందల ఎకరాలను గర్భకండ్రిగ కింద పెట్టారు.. ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తాం.. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం ఖర్చు పెట్టకుండా కాలయాపన చేసింది.. స్వచ్ఛభారత్ కింద ఇచ్చిన నిధులను కూడా పూర్తిగా ఖర్చుపెట్టలేదన్నారు..

# అమెరికాలో 10 వేల మంది కార్మికులను తొలగించిన ట్రంప్ సర్కార్

**మొదటిపేజీ తరువాయి...**

అదేవిధంగా ఇంటీరియర్ డిపార్ట్‌మెంట్లు, ఎనర్జీ, వెటరన్స్ అఫైర్స్, వ్యవసాయం, హెల్త్ అండ్ హ్యూమన్ సర్వీసెస్ ఉద్యోగులు కూడా ఉన్నట్లు తెలుస్తున్నది.కాగా, ఫెడరల్ ఏజెన్సీలన్నింటినీ అమెరికా వదిలించుకోవాల్సి సమయం వచ్చేసిందని ఇప్పటికే ఎలాన్ మస్క్ ప్రకటించారు. ప్రభుత్వ పనితీరును సమూలంగా పునర్వ్యవస్థీకరించడంలో భాగంగా ఈ చర్య తప్పదని స్పష్టం చేశారు. వృథా ఖర్చుల తగ్గింపు, సామర్థ్య పెంపు కోసం ఏజెన్సీల సామూహిత మూసివేతలు తప్పవన్నారు. ఇందులో భాగంగా ఫెడరల్ వర్క్ ఫోర్స్‌లో పరిమాణాన్ని తగ్గించేందుకు, ప్రొబేషనరీ (ఏడాది కంటే తక్కువ అనుభవం ఉన్న) ఉద్యోగులను తొలగించాలని మస్క్ ఆదేశాలు జారీచేశారు. అన్ని విభాగాల్లో ప్రొబేషనరీ ఉద్యోగులను తొలగించాలని ఏజెన్సీలకు స్పష్టం చేశారు. అయితే ఉద్యోగాల కోతలు విధించే వాటిలో లా ఎన్‌ఫోర్స్‌మెంట్, నేషనల్ సెక్యూరిటీ , ఇమ్మిగ్రేషన్ విభాగాలకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో మినహాయింపు ఇచ్చారు. పోస్టల్ సేవలు మినహాయించి అమెరికాలో దాదాపు 23 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. వీరంతా వివిధ ఏజెన్సీలలో పనిచేస్తున్నారు. ఫెడరల్ శ్రామిక శక్తిలో భద్రతా సంబంధిత ఏజెన్సీలు ఎక్కువ భాగాన్ని కలిగి ఉన్నాయి. కానీ అమెరికా వ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు మాజీ



సైనికుల ఆరోగ్య సంరక్షణను, వ్యవసాయాన్ని పర్యవేక్షించడం, ప్రభుత్వ బిల్లులు చెల్లించడం వంటి ఇతర ఉద్యోగాలలో పనిచేస్తున్నారు. అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించేందుకు ఇప్పటికే ట్రంప్ బైఅవుట్ ప్యాకేజీతో ఆఫర్ ప్రకటించారు. దీని కింద ఫిబ్రవరి 6లోగా ఉద్యోగాలు స్వచ్ఛందంగా వదులుకున్న వారికి 8 నెలల జీతం ఇస్తానని చెప్పారు. అయితే ఈ విషయంలో ఫెడరల్ కోర్టులో ట్రంప్‌నకు ఎదురుదెబ్బ తగిలింది. బైఅవుట్ ఆఫర్‌ను ఫెడర్‌ల్ కోర్టు న్యాయమూర్తి నిలిపివేశారు.

# ఆసక్తిరేపుతున్న సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన

**మొదటిపేజీ తరువాయి...**

మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఆరుగురుకి అవకావం పైనా ప్రతిపాదలు కోరారు. ఇక, టీపీసీసీకి కొత్త ఇంఛార్జ్ రావటంతో.. పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యల పైన నిర్ణయాలు తీసుకున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీ పర్యటన ఆసక్తి కరంగా మారింది. తెలంగాణ కాంగ్రెస్ కు కొత్త ఇంఛార్జ్ ను నియ మిస్తూ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంది. తక్కువ కాలంలోనే తెలంగాణ పార్టీ ఇంఛార్జ్ ల మార్పు రాజకీయంగా చర్చకు కారణమవుతోంది. ఇప్పుడు నూతన బాధ్యతలను మీనాక్షి నటరాజన్ కు అప్పగించారు. రాహుల్ టీం లో కీలకంగా ఉన్న మీనాక్షికి తెలంగాణ బాధ్యతలు అప్పగించటం ద్వారా రాష్ట్రంలో వ్యవహారాల పైన పార్టీ హైకమాండ్ మూడ్ ఏంటనేది స్పష్టం అవుతోంది. ఇదే సమయంలో ఢిల్లీ నుంచి వచ్చిన పిలుపు మేరకు సీఎం రేవంత్ పార్టీ అగ్ర నాయకత్వంతో సమావేశం అవుతున్నారు. ఈ భేటీలో కీలక అంశాల పైన చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతుండగా.. ఇప్పుడు ఆమోదం దిశగా చర్చ జరుగుతోందని సమాచారం. కులగణన పూర్తి చేయటంతో సూర్యాపేటలోనూ.. గద్వాల్ లోనూ ఏప్రిల్ నూ సభలు ఏర్పాటు చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఈ సభలకు రాహుల్‌గాంధీని ఆహ్వానించనున్నారు. ఇక.. తెలంగాణ ప్రభుత్వం



ఇటీవల పూర్తి చేసిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై తీసుకున్న నిర్ణయాలను పార్టీ నాయకత్వానికి వివరించనున్నారు. మంత్రివర్గ విస్తరణకు ఈ సారి ఆమోదం లభిస్తుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. మంత్రివర్గంలో ఎవరికి అవకాశం ఇవ్వాలనే అంశం పైన సామాజిక సమీకరణాల ఆధారంగా తుది జాబితా ఖరారు చేయనున్నారు. అదే విధంగా నామినేటెడ్ పదవుల భర్తీ పైన చర్చించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కు ముందే నామినేటెడ్ పదవులు భర్తీ చేయటం ద్వారా పార్టీలో జోష్ వస్తుందని భావిస్తున్నారు. అందులో భాగంగా ఈ పదవుల ఖరారు పైన నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# డ్రోన్లు యుద్ధరంగాన్ని విప్లవాత్మకంగా మార్చేశాయి

**మొదటిపేజీ తరువాయి...**

ఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: డ్రోన్లు యుద్ధరంగాన్ని విప్లవాత్మకం గా మార్చే శాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభివర్ణించారు. డ్రోన్ల తయారీ, అనుబంధ రంగాల అభివృద్ధికి ఉన్న అవకాశాలు.. ఉద్యోగాల కల్పన, ఆర్థికాభివృద్ధి అంశాలపై తన అభిప్రాయాలను వివరిస్తూ రాహుల్ గాంధీ ఓ వీడియో విడుదల చేశారు. బ్యాటరీలు, మోటార్లు, ఆప్టిక్స్ కలిపి డ్రోన్ లను అనూహ్యమైన రీతిలో కదిలించేందుకు, కమ్యూనికేట్ చేసేందుకు సహాయపడుతు న్నాయన్నారు. కానీ డ్రోన్లు ఒకే ఒక్క టెక్నాలజీ కావని..ఇవి ఒక బలమైన పారిశ్రామిక వ్యవస్థ ద్వారా పుట్టుకొచ్చిన క్రియాశీల ఆవిష్కరణలన్నారు. డ్రోన్ల ఉత్పత్తి ఓ నూతన పారిశ్రామిక విప్లవమని రాహుల్ వివరించారు. డ్రోన్ల తయారీతో ముడిపడిన ఇతర రంగాల అభివృద్ధికి చాల అవకాశాలున్నాయన్నారు. యుద్ధరంగంతో పాటు ఇతర సేవా రంగాల్లో , వ్యవసాయ రంగాల్లో డ్రోన్ల ప్రాధాన్యత పెరిగిపోతుందన్నారు. టెలిప్రమోటర్ పై ఏఐ గురించి ప్రసంగాలు చేయడం తప్ప.. దురదృష్టవశాత్తూ ప్రధాని మోడీ దీని ప్రాముఖ్యతను ఇంకా పూర్తిగా అర్థం చేసుకోలేదని రాహుల్ గాంధీ విమర్శించారు. అసలైన టెక్నాలజీ అభివృద్ధిలో మన ప్రస్తుత పోటీదారులు ముందుకు సాగుతున్నారని.. మాటలు కాదు, దేశానికి బలమైన ఉత్పాదనా స్థావరం అవసరమని రాహుల్ అభిప్రాయపడ్డారు. భారత్‌లో అపారమైన ప్రతిభ, విశాలమైన స్థాయి, అభివృద్ధి దిశలో ఉన్న ప్రేరణ ఉందన్నారు. మన యువతకు ఉద్యోగావకాశాలు అందించడానికి, దేశాన్ని భవిష్యత్తులో ముందుకు తీసుకెళ్లడానికి మనం స్పష్టమైన దృక్పథంతో నిజమైన పారిశ్రామిక శక్తిని నిర్మించాలన్నారు. ఇందుకోసం డ్రోన్ల తయారీ రంగాలను ప్రోత్సహించాల్సిన అవసరముందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఓరకంగా చెప్పాలంటే డ్రోన్ల తయారీ ప్రక్రియ పారిశ్రామిక ప్రగతికి, ఉపాధి కల్పనకు, శాస్త్ర, సాంకేతి రంగాల అభివృద్ధికి గేమ్ ఛేంజర్..మైలురాయిగా రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికలే లక్ష్యంగా రాజకీయాలు

**మొదటిపేజీ తరువాయి...**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే తప్పులతడకగా మారిందని బిజెపి, బిఆర్ఎస్‌లు విమర్శిస్తున్నాయి. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ఆయన మొత్తం బిసి గళాన్ని ఎత్తుకున్నారు. బీసీ నేతలు ఆర్. కృష్ణయ్య.. ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తీన్మార్ మల్లన్న కూడా బీసీ జపం చేస్తున్నారు. బీసీ ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా ఎత్తుగడలు వేస్తున్నారు. బీసీల విషయంలో వీరిని ఆయా పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు నడిపిస్తున్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తున్నది. ఎమ్మెల్సీ కవిత బిసి నినాదంతో రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ఎలుగెత్తుతున్నారు. అందుకే స్థానిక ఎన్నికల్లో 'బీసీ' అంశమే ప్రధాన ఎజెండాగా ముందుకెళ్లేందుకు పార్టీలన్నీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. బీసీల అంశాన్ని కాంగ్రెస్ తనకు అనుకూలంగా మలుచుకుంటే .. బీఆర్ఎస్ మాత్రం అదే అస్త్రాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రయోగి స్తున్నది. కుల గణన ప్రక్రియ కాంగ్రెస్‌కు ప్రతికూలంగా చేసేందుకు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నది. కులగణన అంశంపై బీజేపీ పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నది. పార్టీ బలోపేతంతోపాటు రాష్ట్రంలో తమ పార్టీ పాగా వేసేలా వ్యూహాత్మక ఎత్తుగడ వేస్తున్నది. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం చేస్తానని ఇప్పటికే ప్రకటించగా.. ఇక రాష్ట్ర అధ్యక్ష పదవిని సైతం బీసీకే ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తున్నది. గతంలో బీజేపీ స్టేట్ చీఫ్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన బండి సంజయ్ని÷– నియమించిన విషయాన్ని గుర్తు చేస్తున్నది. త్వరలో ప్రకటించబోయే స్టేట్ చీఫ్ కూడా బీసీ వ్యక్తే అనే సంకేతాలు ఇచ్చింది. కుల గణనపై చర్చలో భాగంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కూడా బీసీ జనాభాను తక్కువ చేసి చూపించిందని ఆరోపించారు. దీంతో బీసీల నుంచి మద్దతు లభిస్తుందని ఆ పార్టీ భావిస్తున్నది. పార్టీ లైన్‌కు భిన్నంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ అంశాన్ని ఎత్తుకున్నారు. ఏడాది క్రితమే యునైటెడ్ ఫూలే ఫ్రంట్ ఏర్పాటు చేసి బీసీ సంఘాలను ఏకం చేసే ప్రయత్నం చేశారు. తరచూ వారితో సమావేశమవుతూ కాంగ్రెస్ 42శాతం హామీపై ఒత్తిడి తేవాలని దిశానిర్దేశర చేశారు. బీసీ సంఘాలతో పలుమార్లు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సైతం ప్రభుత్వం వెల్లడించిన కుల గణన గణాంకాలను తప్పుల తడక అని విమర్శించారు. ఇటీవల హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో బీసీలతో కలిసి భారీ బహిరంగ సభ కూడా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కులగణన సర్వే వివరాలు వెల్లడించడంతో రానున్న స్థానిక ఎన్నికల్లో ఈ అంశం ప్రధానాస్త్రంగా మారింది. దేశంలో ఏ రాష్ట్రం కూడా కులగణన చేయలేదని, ఇచ్చిన మాటప్రకారం తాము చేసి చూపించా మని ప్రజల్లోకి వెళ్లేందుకు కాంగ్రెస్ పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నది. సర్వేలో పాల్గొనని వారి కోసం 28 వరకు మరో అవకాశం ఇచ్చామని, దీనిని ఉపయోగించుకోవాలని బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ అంటున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం సర్వే చేసిందని చెబుతున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ.. కులగణన సర్వే తీరుపై విమర్శలు చేస్తున్నది. కులగణన సర్వే సరిగా చేయలేదని, బీసీ జనాభా లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని ప్రభుత్వాన్ని ఎండగడుతున్నది. ఇది బీసీ వ్యతిరేక సర్కార్ అంటూ ప్రజల్లోకి వెళ్లేందుకు బీసీ నేతలను సమాయత్తం చేస్తున్నది. కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బీజేపీ.. తెలంగాణలో గ్రామస్థాయి లోకి వెళ్లేందుకు బీసీ అంశాన్ని బ్రహ్మాస్త్రంగా వాడుకోవాలని చూస్తున్నది. భవిష్యత్తులో తమ పార్టీ గెలిస్తే బీసీ అభ్యర్థే ముఖ్యమంత్రి అని ఇప్పటికే ప్రకటించింది. అంతేకాకుండా, బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా బీసీలకు ఇచ్చి.. తద్వారా లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటాలని వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నది. అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇటు కులగణన, అటు 4 పథకాలను ఒకే రోజు ప్రారంభించింది. ఇచ్చిన మాట అమలు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు సాగుతున్నది. ఇందులో భాగంగా శాస్త్రీయంగా, సమగ్రంగా, పకడ్బందీగా కుల గణనను నిర్వహించి.. బీసీలతోపాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓసీల జనాభా లెక్కలు తేల్చినట్టు ప్రభుత్వం ప్రకటించింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా కుల గణన చేశామని ఆ పార్టీ నేతలు ప్రజల్లోకి తీసుకెళు తున్నారు. సంక్షేమ, అభివృద్ధి పనులకు కులగణన డేటా ఉపయోగంగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్టుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను రాజకీయంగా కల్పిస్తామని, లీగల్ గా చిక్కులు వచ్చినా పార్టీపరంగా న్యాయం చేసి.. మాటకు కట్టుబడి ఉంటామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ఒకేరోజు ప్రారంభించింది. ఈ పథకాలను గడప గడపకూ అందించాలని ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం.. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేసింది. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతోపాటు వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధుల ద్వారా కుల గణన అంశంతోపాటు 4 పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి, పార్లమెంట్ ఎన్నికల్లో కోలుకోలేని దెబ్బ తగిలిన బీఆర్ఎస్ పార్టీ మళ్లీ ప్రజల్లో సానుభూతి సాధించుకుని, వచ్చే ఎన్నికలకు సిద్ధంకావాలని చూస్తోంది. అందుకే ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉంటున్నది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా కనీసం పరువు నిలుపుకోవాలని బీఆర్ఎస్ తన వ్యూహాలకు పదును పెట్టింది. ప్రభుత్వం బహిర్గతం చేసిన కుల గణన లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని ఆ పార్టీ బీసీ నేతలతో విమర్శలు చేయిస్తున్నది. ఈ సర్వే పెద్ద బోగస్ అంటూ బీసీలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నది. ఇది బీసీ వ్యతిరేక ప్రభుత్వమని ముద్ర వేసేందుకు బీసీలను ప్రధానాస్త్రంగా వినియోగించుకుంటున్నది. బీసీలకు కాంగ్రెస్ సర్కారు అన్యాయం చేస్తున్నదని, అందుకే జనాభా లెక్క తక్కువ చేసి చూపిస్తున్నదని, 42శాతం రిజర్వేషన్ హామీ తుంగలో తొక్కిందంటూ విమర్శలు గుప్పిస్తున్నది.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం: సోము

రాజమండ్రి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: ఏపీలో కూటమి ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉన్నాం.. పూర్తిగా అమలు చేస్తామని బిజెపి సీనియర్ నేత సోము వీర్రాజు స్పష్టం చేశారు. పాలనలో కక్ష సాధింపులు, వ్యవహార శైలినే ప్రజలు గమనిస్తారని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఆయన తూర్పారా పట్టారు. నాలుగు లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చారని వెల్లడించారు.. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిందని జగన్ మాట్లాడడం, కోడిగుడ్డుపై ఈకలు పీకటం లాంటిదే అని దుయ్యబట్టారు.. మరోవైపు, సరైన రీతిలో వైఎస్ జగన్ ప్రతిపక్ష పాత్ర నిర్వహించడం లేదని ఎద్దేవా చేశారు.. గతంలో ప్రతిపక్ష నాయకుడి హోదా లభించినా అసెంబ్లీకి హాజరు కాలేదని.. కానీ, ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడి హోదా కావాలని జగన్ అడగడం శోచనీయమని మండిపడ్డారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో కూటమి నేతలు, వైసీపీ మధ్య నిత్యం మాటల యుద్ధం నడుస్తూనే ఉన్న విషయం విదితమే.

అల్లుడి నోట్లో శని అన్నట్లుగా తిందామంటే తిండిదొరకని ఎన్నో కుటుంబాలను చూస్తున్నాం. దేశంలో పండుతున్న పంటను ప్రోత్సహించి, ప్రజలకు తిండిగింజల కొరత లేకుండా చేయడం ఒక ఎత్తు. వాణిజ్యపరంగా ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించి విదేశాలకు ఎగుమతులు చేయడం మరో ఎత్తు. ఇలా ఒక్క వ్యవసాయంతోనే మన దేశ దరిద్రం తీరుతుంది. భూములు, వనరులు, మానవ వనరులు ఉన్నా ఉపయోగించే నైపుణ్యం ప్రభుత్వాలకు ఉండడం లేదు. అందుకే దేశీయంగా పంటలను ప్రోత్సహించడం లేదు. గిట్టుబాటు ధరలు కల్పించడం లేదు. దీనికితోడు అసవరమున్నా లేకున్నా అన్నీ దిగుమతి చేసుకునేం దుకు అలవాటు పడ్డాం. ఈ క్రమంలో దేశీంగా పసుపు, మిర్చి, పత్తి పంటలు విపరీతంగా పండుతున్నా ధరలు లేక రైతులు దిగాలు పడుతున్నారు. ప్రజలేమో ధరలు పెట్టి కొనలేక బాధపడుతున్నారు. ఈ వ్యత్యాసాన్ని గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. పసుపు రెండు వేల సంవత్సరాలుగా ఒక అద్భుత ఔషధంగా, సౌందర్య సాధనంగా, వంటలలో ముఖ్యమైన దినుసుగా, వస్త్రాలపై అద్దకంగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా హిందువులు తమ నిత్యజీవితంలో ఏ శుభకార్యమైనా పసుపుతోనే ప్రారంభిస్తారు. భారతదేశంలో పసుపు లేని ఇల్లు ఉండదని చెప్పడంలో అతిశయోక్తి లేదు. పసుపుతో పాటు మిర్చి, అల్లం వెల్లుల్లి కూడా వాణిజ్యస్థాయిలో పండించే సత్తా మన రైతులకు ఉంది. అలాంటి పసుపుకు బోర్డు కోసం రైతులు ఏళ్లుగా పోరాడాల్సి వచ్చింది. రైతు తలచుకుంటే పంట పండించడమే కాదు, పంటకి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించే బోర్డు ఎలా సాధించుకోవాలో కూడా తెలుసు. పసుపు బోర్డు సాధించి చూపించిన నిజామాబాద్ రైతులు దేశవ్యాప్తంగా ఎంతోమంది రైతులకు ఆదర్శంగా నిలిచారు. పసుపు బోర్డు కోసం 2006లో మొదలైన పోరాటం 2 దశాబ్దాలుగా అలుపెరగకుండా సాగింది. ఇకపోతే పంజాబ్, హర్యానా రైతులు కూడా పంటల గిట్టుబాటు ధరల కోసం ఏళ్లుగా పోరాడుతున్నారు. వారి వెనక రాజకీయ కోణాలు ఉన్నాయన్న విషయాన్ని పక్కన పెట్టి వారితో చర్చించి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రకటించడం లేదు. ఇకపోతే తెలంగాణలో పసుసు బోర్డు ఏర్పాటయ్యింది కనుక ఇక వారి కష్టాలు గట్టెక్కాల్సిన అవసరం ఉంది. పసుపు బోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేసుకోవడం ఓ రకంగా రైతుల విజయానికి నాంది అనుకోవాలి. పసుపు బోర్డు సాధనలో వారు చూపిన తెగువ ఎనలేనిది. 2019 లోకసభ ఎన్నికల్లో 178 మంది పసుపు రైతులు నిజామాబాద్ ఎంపీ గా పోటీచేయడానికి నామినేషన్ వేయడం. వీరికోసం ఏకంగా ఒక్కో బూత్‌లో 12 ఈవీఎం మిషన్లు వాడాల్సి రావండ వంటివన్నీ జాతీయస్థాయిలో సమస్యను చాటాయి. వీరు దాదాపు లక్ష ఓట్లు పొందడం ఆ ప్రాంతంలో పసుపు బోర్డు డిమాండ్ ఎంత బలంగా ఉందో అనడానికి నిదర్శనంగగా నిలిచింది. అంతే కాకుండా వారణాశిలో 30 మంది పసుపు రైతులు నామినేషన్ వేసి మోదీపై పోటీకి దిగారు. 2014 లోక్ సభ ఎన్నికల్లో కూడా దాదాపు 27 మంది రైతులు పోటీచేశారు. పొలాల్లో పంటలు పండించడమే కాదు, రాజకీయ చతురత కూడా ప్రదర్శించగలమని రైతన్నలు నిరూపించారు. అయితే రైతులు పోరాటాలుచేస్తే తప్ప సమస్యలు గుర్తించకుండా ప్రభుత్వాలు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నాయి. ఇదే తరహాలో మిర్చి బోర్టు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కూడా ఉంది. నిజానికి రైతుల ఆకాంక్షల మేరకు బోర్టులు ఏర్పాటు చేయడో లేదా...పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ప్రోత్సహించడం, ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయడం ప్రభుత్వాల విధి. ఒక బోర్డుల ఏర్పటును పరిశీలిస్తే...కాఫీ ఉత్పత్తులు పెంచడానికి 1942లో బెంగళూరు కేంద్రంగా కాఫీ బోర్డును స్థాపించారు. రబ్బరులో శాస్త్రీయ, సాంకేతిక, ఆర్థిక పరిశోధనలు, మార్కెటింగ్‌ను ప్రోత్సహించడానికి 1947లో కేరళలోని కొట్టాయంలో రబ్బర్ బోర్డును స్థాపించారు.టీ ఉత్పత్తి, ఎగుమతులు పెంచడానికి 1954లో కోల్‌కత్తాలో టీ బోర్డును స్థాపించారు. టొబాకో ఎగుమతులు పెంచడానికి1976 లో ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరులో టొబాకో బోర్డు స్థాపించారు. కొబ్బరి ఉత్పాదకత పెరుగుదల, ఉత్పత్తుల వైవిధ్యీకరణపై దృష్టి సారించి దేశంలో కొబ్బరి ఉత్పత్తి, వినియోగం కోసం సమగ్ర అభివృద్ధి కోసం కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డును 1981లో కేరళలోని కొచ్చిన్ లో స్థాపించారు. ఇలా పంటల దిగుబడిని పెంచి, రైతులకు లాభాలు చేకూర్చడంతో పాటు, ఎగుమతుల ద్వారా ఆదాయం పెంచడం లక్ష్యంగా ఆయా బోర్డులను పెంచారు. అలాగే ఆయ పంటల ఉత్పత్తులపైనా ఇప్పుడు దృష్టి సారించాల్సి ఉంది. రైతులకు లాభం చేకూర్చేలా ఎగుమతులకు అనుకూల పరిస్థితులు సృష్టించడం, పంట నాణ్యతను మెరుగుపర్చడం, కొత్త వంగడాల అభివృద్ధి కోసం పరిశోధనలు నిర్వహించి సలహాలు అందించడం, పంట విస్తీర్ణాన్ని పెంచడం, అధిక దిగుబడుల కోసం కృషి చేయడం అవసరం. పసుపు సాగు, ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌ను ప్రోత్సహించడం,పసుపు రైతుల ఆదాయాన్ని పెంచడంతోపాటు పసుపు ఔషధ ప్రయోజనాలపై అవగాహన పెంచడం కోసం తాజాగా పసుపు బోర్డు ఏర్పాటు అయ్యింది. ఈ బోర్డు ద్వారా రైతులకు పసుపు తవ్వకం, ఆరబెట్టడం, ఉడకబెట్టడం, డ్రై చేయడం, పాలిష్ చేయడానికి అవసరమైన యంత్రాలను రాయితీపై అందించడం జరుగుతుంది. పసుపు పంట విత్తిన తరువాత అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడం, నాణ్యత, దిగుబడి పెంచేలా రైతులకు సహకారం అందిస్తుంది. ఇక పసుపు పంట మార్కెటింవిగ్ కోసం అంతర్జాతీయ కంపెనీలను తీసుకువచ్చే బాధ్యత సైతం బోర్డు తీసుకుంటుంది. పసుపు పండిస్తున్న 20 రాష్ట్రాల రైతులకు ప్రత్యేక లాభం చేకూర నున్నది. అయితే పంట ఏదైనా దేశీయంగా చవకగా లభించి, ఎగుమతుల ద్వారా రైతులకు ఆర్జన చేసి పెట్టేలా పంటల విధానాన్ని ప్రభుత్వాలు అనుసరించాలి. అప్పుడే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు, దేశ ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడగలదు.



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటన విజయవంతం కావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఇరు దేశాలతో వాణిజ్యం, రక్షణ, ఇంధన సంబంధాలను తన పర్యటన ద్వారా మోదీ బలోపేతం చేశారన్నారు. ఏఐ యాక్షన్ సమ్మిట్‌కు సహ అధ్యక్షత వహించడం, గ్లోబల్ ఏఐ ఇన్నోవేషన్‌లో దేశాన్ని ముందంజలో ఉంచడంలో ప్రధానమంత్రి నాయకత్వ పటిమ ఎంతో అభినందనీయమని కొనియాడారు. దూరదృష్టి, అంకితభావంతో మోదీ మన దేశాన్ని వికసిత్ భారత్ 2047 వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచ నేతగా ఆ పాత్రను సుస్థిరం చేస్తున్నారన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు భారత్‌కు దొరకడం గొప్ప వరమని వ్యాఖ్యానించారు.

సంబంధించి రచయిత్రి ఆష్లీ సెయింట్ క్లెయిర్ సంచలన విషయం వెల్లడించారు. తన బిడ్డకు తండ్రి మస్క్ అంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. 'ఐదు నెలల క్రితం నేనో బిడ్డకు జన్మనిచ్చాను. నా చిన్నారికి ఎలాన్ మస్క్ తండ్రి. మా బిడ్డ గోప్యత, భద్రతను దృష్టిలోఉంచుకొని ఇంతకుముందు నేను ఈ విషయాన్ని బహిర్గతం చేయలేదు. కానీ కొన్ని మీడియా సంస్థలు మాత్రం ఆ విషయాన్ని బయటపెట్టాలని అందుకే నేనే వాస్తవాలు వెల్లడిస్తున్నా. మా సంతానం సురక్షిత వాతావరణంలో జీవించాలని నేను కోరుకుంటున్నాను. మా గోప్యతకు ఎవరూ భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను' అని తన పోస్టులో కోరారు. అయితే దీనిపై ప్రస్తుతానికి మస్క్ నుంచి ఎలాంటి స్పందన లేదు. మస్క్‌కు 12 మంది సంతానం. మొదటి భార్య జస్టిన్‌కు జన్మిం చిన తొలిబిడ్డ అనారోగ్య కారణాలతో 10 వారాలకే మృతి చెందింది. తర్వాత ఆ జంట ఐవీఎఫ్ పద్ధతిలో ఐదుగురు పిల్లలకు జన్మనిచ్చింది. 2008లో వారిద్దరూ విడిపోయారు. తర్వాత బ్రిటన్ నటి తాలులాహ్ రిలేను ఈ టెస్లా సీఈఓ వివాహమాడారు. అయితే వారికి సంతానం లేదు. అనంతరం కెనడియన్ గాయని గ్రిమ్స్‌తో సంబంధం నెరిపారు. వారికి ముగ్గురు పిల్లలు. తన ప్రతిష్ఠాత్మక సంస్థ బ్రెయిన్ టెక్నాలజీ స్టార్టప్ న్యూరాలింక్‌లో పనిచేస్తోన్న ఎగ్జిక్యూటివ్‌తోనూ మరో ముగ్గురు జీవించకపోవడంతో పాటు ఆకారం లేదా ఇతర ఏ రూపంలోనూ ఆయనతో సంబంధం లేకుండా ఉండాలని కోరుకుంటున్నట్లు జేవియర్ వెల్లడించారు. జేవియర్ పేరును జెన్నా విల్సన్‌గా పేరు మార్చుకున్నారు. దీనిపై ఓ సందర్భంలో మస్క్ స్పందించారు.'జెన్నాకు కమ్యూనిస్టు భావాలు ఎక్కువ. డబ్బులున్న వాళ్లందరూ చెడ్డవాళ్లని భావిస్తుంది. ఆమె అలా మారడానికి తను చదువుకున్న స్కూలే కారణం. తిరిగి ఆమెతో సత్సంబంధాలు ఏర్పరచుకోవడానికి చాలాసార్లు ప్రయత్నించి విఫలమయ్యాను. కానీ ఆమె నాతో కాస్త సమయం కూడా గడపడానికి ఇష్టపడటం లేదు. జెన్నాతో విభేదాలు రావడం చాలా బాధాకరం. నా మొదటి కుమార్తె మరణం కంటే జెన్నాతో విభేదాలే నన్ను ఎక్కువ బాధించాయి' అని వ్యాఖ్యానించారు. ఎలాన్ మస్క్ తండ్రి ఎర్రాల్ మస్క్. ఆయన ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. ఎలాన్ మస్క్ మంచి తండ్రి కాదన్నారు. 'ఎలాన్ తొలి సంతానం ఎక్కువ సమయం నానీల సంరక్షణలోనే ఉండేవాడు. కొన్ని వారాలకే ఆ బాబు చనిపోయాడు. నా కుమారుడు ప్రపంచ కుబేరుడు. తన ఒక్కో బిడ్డను ఒక్కో నానీ చూసుకుంటుంది. పిల్లల కోసం మస్క్ పెద్దగా సమయం కేటాయించడని వెల్లడించారు. ఈక్రమంలో రచయిత్రి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బహిర్గతం కావడంతో సంచలనంగా మారింది..

# కెసిఆర్‌పై కక్షతో రైతులకు వేధింపులు

**మొదటిపేజీ తరువాయి...**

ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: రాష్ట్రంలో దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని... మాజీ సీఎం కేసీఆర్‌పై కక్షతో రైతులను బాధపెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం మీడియాతో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గోదావరి జలాలు కళ్ళముందే పోతున్నా పట్టించుకునే దిక్కులేదన్నారు. బనకచర్ల ప్రాజక్ట్ 190 టీఎంసీ కోసం చంద్రబాబు కొట్లాడుతున్నారని..బంకచర్లకు కేంద్రం అనుమతి ఇస్తే మన పరిస్థితి ఏంటని ఆమె ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డికి కనీసం ఈ ఏడాది కాలంలో తట్టెడు మట్టి పోయలేదన్నారు.రాజకీయాల కోసం, అధికారం కోసం కొట్లాడుకుందాం కానీ రైతుల భవిష్యత్తు ఫణంగా పెట్టవద్దని హితవుపలికారు. రాష్ట్ర విభజన సభయంలో ఏడు మండలాలతో పాటు సీలేరు ప్రాజక్ట్ కోల్పోయామన్నారు. ఏపీలో టీడీపీ , బీజేపీ అలయన్స్ నడుస్తోందన్నారు. కొత్త ప్రాజెక్టుల కోసం అనుమతులు తెచ్చుకుంటున్నారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సర్వే పూర్తి చేసి ఫిగర్స్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో పెద్ద కుట్ర జరుగుతోందని విమర్శించారు. 46 శాతం ఉన్న బీసీలకు అదే స్థాయిలో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు ఇవ్వాలన్నారు. బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల కోసం ప్రత్యేక బిల్లులు పెట్టాలన్నారు. మూడు బిల్లులు పెట్టకపోతే కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనట్టే అని అన్నారు. 'మీకు నిజాయితీ ఉంటే సిన్సియర్‌గా రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే మూడు బిల్లులు పెట్టండి. రేవంత్ రెడ్డి తనకు అవసరమైనప్పుడు బీజేపీ నేతలతో మాట్లాడిస్తుంటారని కవిత వెల్లడించారు. ఉదయం ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న లక్కినేని సురేందర్‌ను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..లక్కినేని సురేందర్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కేసీఆర్‌ను కట్టడి చేయాలని చూస్తున్నారన్నారు. కొందరిని అరెస్ట్ చేస్తే కేసీఆర్‌ను అడ్డుకున్నట్టా అని ప్రశ్నించారు. రైతుబంధు రాలేదు, భీమా రాలేదు, ఫించన్ రాలేదు, ఉద్యోగాలు రాలేదు, అన్నీ దొంగ మాటలే అంటూ విరుచుకుపడ్డారు. 14 నెలల పాలనలో దొంగ హామీలే తప్ప చేసింది లేదన్నారు. ఖచ్చితంగా ప్రశ్నిస్తామని.. పాలించడం చేతకాక అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదే లేదని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కేసులకు భయపడొద్దని.. ప్రజాక్షేత్రంలో పోరాడుతూనే ఉందామని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఏ కారణం



లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నార కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. అక్రమ కేసులతో కేసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, కానీ కెసిఆర్ ని, కెసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించకుండా తమను ఆపలేరని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలన్ని, మోసాలన్నీ ప్రజల మనసుల్లోకి వెళ్లిపోయాయని, రైతులు, విద్యార్థులు, మహిళలతో పాటు అన్ని వర్గాలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయని తెలిపారు. 14 నెలల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని అందరికీ తెలిసిపోయిందని, ఆ భయంతోనే ఎవరిని పడితే వాళ్లను కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని చెప్పారు. గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సురేందర్ పై అక్రమ కేసు నమోదు చేసి జైలు పంపారని, ప్రభుత్వం నడపడం చేతగాక, పథకాలు అందించడం చేతకాక వైఫల్యాలను కప్పిపెట్టుకుంటామంటే కుదరదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంట పడుతూనే ఉంటామ, అక్రమ కేసులకు తలొగ్గేదే లేదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని తేల్చిచెప్పారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

## అదనపు జిల్లా కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: జిల్లాలో మాదకద్రవ్యాలను నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు జిల్లా కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అనతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు చేయాలని, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మానిపించాలని, విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణామాలు, మాదకద్రవ్యాల బానిసత్వం నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని, పేరెంట్స్ చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందజేయాలని సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం




నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అన్నారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని, అనంతరం అదనపు కలెక్టర్ రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పన, బర్డ్ ఫ్లూ బ్రదర్ అంశాలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించే పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, గోదావరిఖని ఏసీపీ ఏం. రమేష్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా ఆబ్కారి శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహా పురుషుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని టీబీఈ ఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు పి.ధారాసింగ్ రాథోడ్, డివిజన్ అధ్యక్షులు వాంకుడోత్ వెంకన్న నాయక్ లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జివివి గార్డెన్ ఏర్పాటుచేసిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులు సేవాలాల్ మహా రాజ్ స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉండాలని కోరారు. పశు పోషణలో సంచార జాతులుగా ఉన్న లంబాడీలను సేవాలాల్ మహారాజ్ చైతన్యం చేసి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకునేలా లంబాడీలు చైతన్యం చేశారని అన్నారు. వారం రోజులపాటు జరిగే జయంతి ఉత్సవాల్లో లంబాడీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులైన గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మంగ్త నాయక్, జిల్లా కోశాధికారి గుగులోతు హుస్సేన్ నాయక్, నాయకులు భూక్య పాండు నాయక్,దారావత్ రవీందర్ నాయక్,గోపి నాయక్, లింగా నాయక్, హరి సింగ్ నాయక్, విమలబాయి, తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: జిల్లా కోశాధికారి గా బైలాస్ ప్రకారం ఇతర సంఘాలలో సభ్యత్వం వున్న వారు మహాసభ ఎన్నికలలో పోటీ చేయడానికి వీలు లేదని, అటువంటి వారికి మహాసభ లో పదవులు ఇచ్చే అవకాశం లేదని అలాంటప్పుడు చల్లా లక్ష్మీకాంత్ ను ఎలా నియమిస్తారని జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లును ఆర్యవైశ్య మహాసభ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశి ప్రశ్నించారు. శనివారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులతో చర్చించకుండా అధ్యక్షులు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సరికాదని అన్నారు. కోశాధికారిగ నియామకా పత్రం సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్యుల సమక్షంలో స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యుల మద్దతు లక్ష్మీకాంత్ కు వుంటె రాబోయే పట్టణ ఆర్యవైశ్య ఎన్నికలలో అధ్యక్షులుగా తనపై పోటీ చేసి గెలవాలని అప్పుడు తాను కూడ చల్లా లక్ష్మీకాంత్ కార్యదర్శి నియామకం సమర్థిస్తానని చెప్పారు. చల్లా లక్ష్మీకాంత్ ఆర్యవైశ్య మహాసభ లో మాత్రమే సభ్యత్వం తీసుకుని మహాసభ అభివృద్ధి కోసం పనిచేస్తున్నానని, తనకు ఇతర సంఘాలలో సభ్యత్వం లేదని చెప్పారు. జిల్లా కోశాధికారి పదవికిగతంలో తాను పట్టణ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసిన తరువాతే యువజన సంఘం అధ్యక్ష పదవిని స్వీకరించానని, ఒక వ్యక్తికి ఒక పదవి వుండాలన్నదే తన విధానమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం యువజన నాయకులు యామా సంతోష్, వెంపటి రవితేజ, బెజగం ఫణి, కర్నాటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సేవకులు చల్లా లక్ష్మి కాంత్ నియామకం అయ్యారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘ%శీ% అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావ్ శనివారం నియామక పత్రం అందజేశారు. చల్లా లక్ష్మి కాంత్ సూర్యాపేట లోఎన్నో స్వచ్ఛంద సంస్థల్లో తనదైన శైలిలో సేవలు అందిసస్తూ, పలు అవార్డులు పొందారు.చల్లా లక్ష్మి కాంత్ కు జిల్లా ఆర్య వైశ్య మహా సభ కోశాదికారి గా నియామకం సందర్భముగా పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా లక్ష్మి కాంత్ మాట్లాడుతూ నా వంతు గా ఆర్యవైశ్య మహా సభ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు.

# నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు





జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: జిల్లాలోని అర్హత ఉన్న నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలని అన్నదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపీడీవో ఏంపీఓ ఏఈ, డిఈ పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల క్రింద ఇల్లు నిర్మించుకునే ప్రతి ఇంటికి 100శాతం సబ్సిడీ క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని, ప్రజ పాలన దరఖాస్తుల స్వీకరించబడిన వాటిని ఇందిరమ్మ యాప్ ద్వారా చేయబడిన దరఖాస్తుదారుని స్థితిగతులను తెలుపబడతాయని అర్హులన లబ్ధిదారులకు ముందుగా గుర్తించి గ్రామసభల్లో ప్రచురితం చేయుడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 26,వ తేదీ వరకు ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కింద ఇండ్ల నిర్మాణం కోసం మంజూరు చేయబడతాయ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ఉన్న అర్హత గల దరఖాస్తుదారులను ఇండ్లను గుర్తించి ఆర్ సి సి గృహాలకు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక్క పడకగది హాల్ కిచెన్ టాయిలెట్స్ వంటి సౌకర్యాలతో నిర్మించబడతాయని, భవన నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు ఇట్టి విషయాన్ని తెలియజేయాలని మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీ లు కార్మికులకు అవగాహన కల్పించాలని, ఇండ్ల నిర్మాణం కోసం సర్వే సమయంలో ఫోటో తీసిన మార్క్ ఔట్ ఇవ్వాలని అన్నారు. దశలవారీగా లబ్ధిదారులకు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఇటువంటి అవంతరాలకు తావు లేకుండా పక్కాగా నిర్మాణ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టర్, బి గౌతమ్ రెడ్డి డి ఆర్ డి రఘు వరుణ్ ఎంపీడీవోలు , ఎంపీ ఓలు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగట్టుకు ఊరేగింపుగా తరలిన మకర తోరణం



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: నేటి నుంచి ఐదు రోజులపాటు జరగనున్న పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర మహోత్సవానికి శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గొల్ల బజార్ నుంచి స్వామివారి మకర తోరణం భారీ ఊరేగింపుతో డప్పుల మోతల నడుమ పెద్దగట్టుకు తరలి వెళ్ళింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతర ఐదు రోజుల పాటు పెద్ద ఎత్తున జరిగే పెద్దగట్టు జాతరను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ప్రజలకు భక్తులకు జాతరలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భక్తులు ప్రశాంత వాతావరణంలో జాతరను నిర్వహించి విజయవంతం చేయాల్సిందిగా కోరారు. పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆశీర్వాదాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లింగమంతుల గుట్ట చైర్మన్ పోలే బోయిన నరసయ్య యాదవ్, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మద్ది శ్రీనివాస్ యాదవ్, అంజాద్ అలీ, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోడి శివ యాదవ్, హరీష్ యాదవ్, బత్తుల సాయి, వల్లపు రఘువీర్ యాదవ్, కోడి కృష్ణ, అన్నమయ్య రాము, నలమాధ సైదులు, చెరుకు రాము, సాయి, యేష బోయిన చందు, కోడి రాజేష్, అఖిల్, కోడి పెద్ద సైదులు,కోడి సత్యనారాయణ, వల్లపు కిషోర్, ఏశబోయిన మల్లేష్, చిన్న మల్లయ్య, చిన్న లింగయ్య, వల్లపు మహేష్ తదితరులు ఉన్నారు.

# ఈ ఎన్నికల పోలింగ్ భిన్నంగా ఉంటుంది

## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని నోడల్ అధికారులకు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శనివారం మొదటి విడుత శిక్షణ తరగతులను నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.. అనంతరం అయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని, ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు కొంత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవహరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. ఈ నేల 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని గడువులోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి టోకెన్ నెంబర్లు అందించి ఓటింగ్ చేయించాలని, ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ సామగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్టు అనుగుణంగా మెటీరియల్ అంతా ఉందా? లేదా సరిచూసుకోవాలని స్పష్టం చేశారు. అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీఓలు తమ పర్యవేక్షణలో ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత పీఓలదేనని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణా అరికట్టాలి

-ఇసుక రీచ్ వద్ద 360 డిగ్రీల కెమెరాల ఏర్పాటు

-ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా అందించేలా చర్యలు

-ఇసుక రీచ్ లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: జిల్లాలో అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ అన్నారు. శనివారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్వాగతించారు. అనంతరం ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి, జిల్లెలపల్లి గ్రామాలలో ఉన్న ఇసుక రీచ్ లను టి.జి.ఎం.డి.సి వైస్ చైర్మన్ బి.ఆర్.వి సుశీల్ కుమార్ లతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా నివారణకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. సామాన్య ప్రజలకు అతి తక్కువ ధరకు ఇసుక అందుబాటులోకి రావాలని, నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణా జరిగే వాహనాల ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేసి అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయాలని, ఇసుక రీచ్ వద్ద 400 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మించాలని అధికారులకు సూచించారు. ఇసుక రీచ్ ల వద్ద డిస్పాచ్ సెంటర్ లను పెంచాలని అన్నారు. ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, లైట్స్ ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ తో పాటు ఒకే ఎంట్రీ ఎగ్జిట్లను ఏర్పాటు చేయాలని , ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం జిల్లెలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేసి, పిల్లలతో ముచ్చటించి వారికి పాఠ్యాంశాలను బోధించారు. ఈ తనీఖీలలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ శ్రీనివాస్, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎదురుచూపులు మరింత పెరగనున్నాయి. హెచ్-1బీ, బీ1, బీ2 వంటి నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాలను వ్యక్తిగత ఇంటర్వ్యూ అవసరం లేకుండా రెన్యువల్ చేసే డ్రాప్‌బాక్స్ విధానం అర్హతను అమెరికా మార్చింది. 12 నెలల్లోపు గడువు ముగిసిన వీసాలను అదే క్యాటగిరీలో రెన్యువల్ చేయించుకునే అవకాశం డ్రాప్‌బాక్స్ ద్వారా ఉన్నట్టుగానే 12 నెలలకు కుదించారు. దీంతో నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల గడువు ముగిసి 12 నెలలు దాటిన వారు వీసాలు రెన్యువల్ చేసుకోవడానికి మళ్లీ యూఎస్ కాన్సులేట్‌లలో ఇంటర్వ్యూలకు వెళ్లాల్సి ఉంటుంది. వీసాల రెన్యువల్ మరింత ఆలస్యం కానుంది. ఈ కొత్త విధానం ఇప్పటికే అమలులోకి వచ్చింది.

# రైల్వేకు కలిసొచ్చిన వాటర్ బిజినెస్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: ప్రస్తుతం రైల్ నీర్ నీటిని రూ.15 లీటర్ ధరకు అందిస్తున్న ఐఆర్‌సీటీసీ, దీనివల్ల భారీగా ఆదాయం ఆర్జిస్తోంది. రోజూ 14 లక్షల నీటిబాటిళ్ల ఉత్పత్తి చేస్తున్న ఈ సంస్థ, 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 39.5 కోట్ల విలువైన బాటిళ్లను ఉత్పత్తి చేసింది. ఈ బాటిళ్ల అమ్మకాలను చూస్తే, ప్రతిరోజూ సుమారు 10.82 లక్షల యూనిట్ల నీటిబాటిళ్లు అమ్మకం కైవసం చేసుకుం టోంది. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఆర్‌సీటీసీ) ప్రయాణికుల సౌకర్యం కోసం 'రైల్ నీర్' పేరుతో సొంత బ్రాండ్‌ను ప్రారంభించింది. రైలు ప్రయాణికులకు పరిశుభ్రమైన నీటిని అందించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ప్రారంభమైన ఈ వ్యాపారం, ఇప్పటివరకు విజయవంతంగా దినదినాభివృద్ధి చెందుతుంది. ప్రస్తుతం రైల్ నీర్ నీటిని రూ.15 లీటర్ ధరకు అందిస్తున్న ఐఆర్‌సీటీసీ, దీనివల్ల భారీగా ఆదాయం ఆర్జిస్తోంది. రోజూ 14 లక్షల నీటిబాటిళ్ల ఉత్పత్తి చేస్తున్న ఈ సంస్థ, 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 39.5 కోట్ల విలువైన బాటిళ్లను ఉత్పత్తి చేసింది. ఈ బాటిళ్ల అమ్మకాలను చూస్తే, ప్రతిరోజూ సుమారు 10.82 లక్షల యూనిట్ల నీటిబాటిళ్లు అమ్మకం కైవసం చేసుకుంటోంది. గత ఆర్థిక సంవత్సరంలో కేవలం నీటిబాటిళ్లను మాత్రమే అమ్మి రూ.29.22 కోట్ల ఆదాయాన్ని సాధించి, రికార్డు సృష్టించింది. ఐఆర్‌సీటీసీకు మొత్తం 16 ప్లాంట్లు ఉన్నాయి. అందులో 4 ప్లాంట్లు సొంతంగా నిర్వహిస్తున్నారు. 12 ప్లాంట్లు పీపీపీ మోడల్ ద్వారా నిర్వహిస్తున్నారు. ఈ ప్లాంట్లు నంగ్లోయి, దానాపూర్, పాలూర్, అంబర్నాథ్, అమేథి, పర్సాల, బిలాస్పూర్, సనంద్, హాపూర్, మందిదీప్, నాగ్పూర్, జాగిరోడ్, మనేర్, సంక్రైల వంటి ప్రాంతాల్లో ఉన్నాయి. తాజా నివేదికల ప్రకారం, 2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 395 మిలియన్ బాటిళ్ల నీటిని ఉత్పత్తి చేశారు. గత ఏడాది, ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు చేయడం సంస్థకు మరింత లాభం చేకూర్చింది. 2003లో రైల్ నీర్ ప్యాకేజ్డ్ తాగునీటి వ్యాపారం మొదలుపెట్టింది. రైల్ నీర్ నీటిని అత్యాధునిక ఆటోమేటెడ్ ప్లాంట్ ద్వారా ప్రాసెస్ చేస్తారు. ఇది పూర్తిగా ఆటోమేటెడ్ ప్లాంట్, ఇక్కడ ఏ దశలోనూ నీటిని చేతులు తాకవు. దీని ద్వారా ఉత్పత్తి సమయంలో అధిక నాణ్యతను నిర్ధారించేందుకు ఐఆర్‌సీటీసీ పర్యవేక్షణ చేపడుతుంది. రైల్ నీర్‌ను ఎక్కడా కూడా చేతులు కలవకుండా ఉత్పత్తి చేస్తారు. మొత్తం ప్రక్రియ ఐఆర్‌సీటీసీ నియంత్రణలో ఉండటం ద్వారా, వినియోగదారులకు శుద్ధమైన, నాణ్యమైన నీటిని అందించడం వల్ల ఈ బ్రాండ్‌కు విశ్వసనీయత పెరిగింది. ఈ విధంగా రైల్ నీర్ ప్రస్తుతం ఐఆర్‌సీటీసీకి మంచి ఆదాయ వనరుగా మారింది. మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

విశాఖపట్టణం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: ఏపీలో అధికార పోయినా మాజీ సీఎం జగన్ తీరు మారలేదా? అధినేతపై కొందరు ఉత్తరాంధ్ర జిల్లాల నేతలు ఆగ్రహంతో రగిలిపోతున్నారా? ప్రజల్లోకి వెళ్లే ముందు కొత్త టీమ్‌ను తయారు చేసుకుంటున్నారు వైసీపీ అధినేత జగన్. ఉగాది తర్వాత ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నారు. ఇందులోభాగంగా ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్, జిల్లాల అధ్యక్షుడు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జులను నియమిస్తున్నారు. వైసీపీకి, ఎంపీ పదవికి విజయసాయిరెడ్డి ఇటీవల రాజీనామా చేశారు. వైసీపీలో ఆ పదవి ఎవరికి దక్కుతుందనే దానిపై రకరకాల వార్తలు జోరందుకున్నాయి. దగ్గరవాళ్లకే జగన్ ఆ పదవిని అప్పగిస్తారని కొందరన్నారు. ఈసారి కచ్చితంగా ఉత్తరాంధ్ర వైసీపీ నేతలకే ఆ పదవి దక్కుతుందని చాలామంది గంపెడంత ఆశలు పెట్టుకున్నారు. రేసులో చాలామంది పేర్లు వినిపించాయి. మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, గుడవాడ అమర్ నాథ్ వంటి నేతల పేర్లు వినిపించాయి. మాజీ మంత్రి కురసాల కన్నబాబును ఉత్తరాంధ్ర జిల్లాల కో-ఆర్డినేటర్‌గా జగన్ నియమించారు. ఈ వేశారట కన్నబాబు. తనకు పెందుర్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కావాలని పట్టుబట్టారట. లేదంటే తనకు ఎలాంటి ఇన్‌ఛార్జ్ పదవి వద్దని తెగేసి చెప్పినట్టు ఆ మధ్య వార్తలొచ్చాయి. ఆయన సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఆ ప్రాంతంలో ఉన్నారట. దీనిపై వైసీపీ హైకమాండ్ సైలెంట్ అయిపోయినట్టు పార్టీ వర్గాల మాట. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి రీజినల్ కో-ఆర్డినేటర్ పదవికి ఎక్కువమంది రేసులో ఉండడంతో కొత్త వ్యక్తిని తెరపైకి తెచ్చారు మాజీ సీఎం. దీంతోనైనా నాయకుల మధ్య సఖ్యత ఉంటుందని భావిస్తోంది ఆ పార్టీ. వైసీపీ రూలింగ్ లో ఉండగా విశాఖకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా కన్నబాబు వ్యవహరించారని అంటున్నాయి. ఈ క్రమంలో ఆయనకు ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ పదవి ఇచ్చారని చెబుతున్నారు కొందరు. కొత్తగా వచ్చిన ఉత్తరాంధ్ర వైసీపీ బాస్ కన్నబాబుకు అక్కడి నేతలు సహకరిస్తారా? అన్నదే అసలు పాయింట్. ఇన్ ఛార్జుల వ్యవహారం వైసీపీలో మొదలైన ముసలం ఎంతవరకు దారితీస్తుందో చూడాలి. మొత్తానికి ఉత్తరాంధ్ర రాజకీయాలకు ఈ విధంగా జగన్ ఫుల్‌స్టాప్ పెట్టేరని చెప్పవచ్చు

# 3 పథకాలకు బడ్జెట్ లో కేటాయింపులు

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: ఈ నెల 24 నుంచి అసెంబ్లీ సమావే శాలు ప్రారంభం కానున్నాయి. 28న పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు బడ్జెట్ కూర్పుపై ఫోకస్ పెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే కొత్త పథకాలు ప్రారంభించేలా ప్లాన్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయిఓవైపు ఆదాయం తగ్గింది. మరోవైపు సంక్షేమ పథకాల భారం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో..పూర్తిస్థాయిబడ్జెట్‌ను ప్రవేశపె ట్టేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సంక్షేమం, అభివృ ద్ధికి ప్రాధాన్యమిస్తూ.. బడ్జెట్ రూపకల్పన చేస్తున్నట్టు కూటమి నేతలు చెబుతున్నారు. తాజాగా బడ్జెట్ కూర్పుపై సీఎం చంద్రబాబు.. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. దీనికి సంబంధించిన 9 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి. 1. కూటమి ప్రభుత్వ ఏర్పడ్డాక.. తొలిసారి పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెట్టబో తున్నారు. అటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు.. సీఎం చంద్రబాబు ఈ బడ్జెట్‌పై ఫోకస్ పెట్టారు. సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగాతల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను..కొత్త ఆర్థికసంవత్సరంలో ప్రారంభిం చేందుకు ప్లాన్ చేస్తున్నారు..కూటమి ప్రభుత్వం వచ్చాక నూతన ఇసుక విధానాన్ని అమలు చేసింది. దీంతో ఆదాయం తగ్గింది. ఈ నేపథ్యంలో నిధుల సమీకరణపై చంద్రబాబు దృష్టి పెట్టారు. పోలవరం, అమరావతి వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేస్తోంది. ఇది కొంతమేర ఊరటనిస్తోంది. అయితే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక సాయం చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రా న్ని కోరుతున్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాఖల వారీగా మంత్రులతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రతిపాదనలు రూపొందిస్తు న్నారు. ఇప్పటివరకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయు డు, ఎక్సైజ్ శాఖమంత్రి కొల్లు రవీంద్ర, సాంఘీక సంక్షేమ శాఖమంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, మైనార్టీ సంక్షేమ శాఖమంత్రి ఫరూక్‌తో పయ్యావుల కేశవ్ సమావేశమయ్యారు. హంద్రినివా, వెలిగొండ, చింతలపూడి ఎత్తిపోతల వంశధారా, గాలేరు- నగరి తోపాటు.. ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని రామానాయుడు కోరారు. సాంఘీక సంక్షేమ శాఖకు సంబంధించి గత బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు కేటాయించారు. ఈసారి మరికొంత పెంచాలని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి కోరారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు గత బడ్జెట్‌లో రూ.4100 కోట్లు కేటాయించారు. గిరిజన సంక్షేమానికి రూ.రూ.4500 కోట్లు కేటాయించారు. ఈసారి బడ్జెట్‌లో 10శాతం మేర పెంచాలనిమంత్రి సంధ్యారాణి కోరారు. గత ప్రభుత్వం భవిష్యత్తు ఆదాయాలను కూడా తాకట్టు పెట్టిందని.. ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని కూటమి నేతలు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2.94 లక్షల కోట్లతో నవంబర్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇప్పుడు రూ.3 లక్షల కోట్లు దాటే అవకాశం ఉందని తెలుస్తోంది.

## టిపిసిసి అధ్యక్షుని కలిసిన కాంగ్రెస్ నాయకులు

కమాన్‌పూర్, యదార్థవాది, ఫిబ్రవరి 15: రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాదు లోని ఐటి మినిస్టర్ శ్రీధర్ బాబు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు మాజీ ఎంపీపీ ఆరెల్లి లిదేవక్క కొమురయ్య గౌడ్ ,మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్ కలిశారు.




# చికెన్ ప్లేస్ లోకి మటన్...



ఏలూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: వెంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందట.. అలా ఉంది.. ఇప్పుడు బర్డ్‌ఫ్లూ వైరస్ శుభకార్యాలయాలపై ఎఫెక్ట్ పడుతోంది. మహూర్తాలు బాగున్నాయని పెళ్లిలు, ఇతర శుభకార్య క్రమాలు ఎక్కువ పెట్టుకున్నారురర జనాలు. సడెన్‌గా బర్డ్‌ఫ్లూ రావడం తో దాని ఎఫెక్ట్ భోజనాలపై తీవ్రంగా పడిందని అంటున్నారు నిర్వాహకులు. ఇటీవల కాలంలో ప్రతీ వేడుకకు ముక్కలేకుండా ముద్దదిగదని పరిస్థితి నెలకొంది. చాలా మంది నాన్‌వెజ్ వంటకాలకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కొందరు పెళ్లి వేడుక రోజున కేవలం వెజ్ వంటకాలు వడ్డిస్తున్నప్పటికీ ఆ తరువాత జరిపే వేడుకలకు, రిసెప్షన్లకు మాంసాహార వంటకాలు తప్పనిసరి చేస్తున్నా రు. బర్డ్ ఫ్లూ పుణ్యమా అని నాన్‌వెజ్ వంటకాల్లో చికెన్ స్థానంలో మటన్ వచ్చి చేర్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. బర్డ్‌ఫ్లూ వైరస్ వల్ల లక్షల్లో కోళ్లు మృత్యువాతపడడం, బర్డ్‌ఫ్లూ వైరస్ చాలా వేగంగా వ్యాప్తి చెందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కట్టడి చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం వైరస్ ప్రభావం లేదని చెబుతున్నా జనం భయం మాత్రం పోలేదు. ఈ క్రమంలోనే చికెన్, కోడిగుడ్లు అమ్మకా లు పడిపోతున్నాయి. అంతే కాదు పంక్షన్ల మెనూ నుంచి చికెన్ ఐటెం తీసేసి దాని స్థానంలో మటన్ చేర్చుతున్నారు. దీంతో ఒక్కసారి గా ఖర్చు భారీగా పెరగడంతో లబోదిబో మంటున్నారు నిర్వాహకు లు. కిలో చికెన్ రూ.250 అదే కిలో మటన్ ధర 800 పైమాటే.. వైరస్ ఉన్నందున మెనూ మార్చాల్సిన పరిస్థితి వచ్చిందని అంటు న్నారు. దీని బట్టి ఒక్కో కిలోకు సుమారు రూ.500 అదనంగా ఖర్చుచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలా పంక్షన్లలో చికెన్‌లోనే మూడు నాలుగు రకాల ఐటెమ్స్ పెట్టి కేవలం క్రరీ వరకు మటన్ వండుతుంటారు. ఇప్పుడు మొత్తం మటన్ వండాల్సి వస్తోంది. మటన్ బిర్యానీ వంటి ఐటెం చేయించడంతో ఖర్చు పెరిగిపోతుందం టున్నారు. మరికొన్ని పంక్షన్లలో ఫిష్‌కు ప్రాధాన్యనిస్తున్నారు. దీని వల్ల కూడా ఖర్చు భారీగా పెరిగిపోయిన పరిస్థితి. ఒక కిలో ఫిష్ రూ.300 నుంచి రూ.500 వరకు ఉండడంతో ఫిష్ వంటకాలు చేయించాలన్నా అదనపు ఖర్చు అవుతోంది. బయట తప్పక తినాల్సిన పరిస్థితుల్లో ఎక్కువ శాతం మంది విజిటేరియన్ భోజనానికే ప్రాధాన్యతనిస్తారు. అయితే మాంసాహార ప్రియులు మాత్రం మటన్, ఫిష్‌లతో చేసిన ఐటెమ్స్‌కు ప్రాధాన్యతనిస్తున్నట్లు చెబుతున్నారు. తీరా తినేశాక బిల్లు చూసి ఘొల్లుమనే పరిస్థితి ఉంటుందని చెప్పుకుంటున్నారు. ఒక పూట ఏదైనా హోటల్‌కు వెళ్లి తప్పనిసరిగ్గా తినాల్సి వచ్చినప్పుడు మటన్ స్టార్టర్ లేదా ఫిష్ స్టార్టర్ ఆర్డర్ ఇచ్చి ఆపై మటన్ లేదా, ఫిష్ బిర్యానీ అంతకీ లేదంటే మటన్, ఫిష్ క్రరీ ఆర్డర్ ఇస్తున్నారు. దీంతో రెట్టింపు ఖర్చు జేబుకు చిల్లు పెడుతోందని వాపోతున్నారు. రూ.1000 అయ్యే ఖర్చు చికెన్ ఐటెమ్‌లు తినక పోవడం వల్ల మటన్, ఫిష్ ఐటెమ్స్‌కు ప్రాధాన్యత ఇవ్వడంతో రూ.2000 పైనే బిల్లు చెల్లించాల్సి వస్తోంది. మొత్తం మీద ముక్కలేకుండా ముద్ద దిగని మాంసాహార ప్రియులు మాత్రం అదనపు ఖర్చు వల్ల మాత్రం కాస్త ఇబ్బందులు పడుతున్నారు.

## బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శి

నిర్మల్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: ముథోల్ మండలంలోని విట్టోలి తండా గ్రామంలో బంజారాల ఆరాధ్య సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బంజారాల నాయకులు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడుగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు .బంజారాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బంజారా సమాజం యొక్క ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు సమాజం కోసం అనేక సంస్కరణలు చేసి అహర్నిషలు సమాజం కోసం కృషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ నాథ్ నాయక్, మాజీ సర్పంచ్ ధూమ్ నాయక్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా, లండన్ బాటలో భారత్

## అక్రమ వలసల నియంత్రణ దిశగా అడుగులు

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: వీసా, పాస్‌పోర్ట్ లేకుండా భారతదేశంలోకి ప్రవేశించే వారికి త్వరలో కఠినమైన శిక్షలు తప్పవు. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించే విదేశీయులకు ఐదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.5 లక్షల వరకు జరిమానా విధించేందుకు కేంద్ర సర్కార్ సిద్ధమ వుతోంది. ఇందుకోసం కఠినమైన చట్టాన్ని తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ బిల్లును పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. ది ఇమ్మి గ్రేషన్ అండ్ ఫారినర్స్ 2025 చట్టాన్ని తీసుకు వచ్చేందుకు కేంద్ర సర్కార్ కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. జాతీయ భద్రత, సార్వభౌ మత్వానికి ముప్పు ఉందని పేర్కొంటూ ఒక విదేశీ పౌరుడు భారతదే శంలోకి ప్రవేశించడాన్ని నిరోధించడం ఇదే మొదటిసారి. ఇది మాత్రమే కాదు, ఒక విదేశీయుడికి మరొక దేశంతో ప్రత్యేక సంబం ధం ఉంటే, అతను భారతదేశంలోకి ప్రవేశించకుండా నిషేధించవ చ్చు. కొత్త చట్టం ప్రకారం, ఇమ్మిగ్రేషన్ అధికారిదే తుది నిర్ణయం. ఆయన తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందే. దీనికి ముందు కూడా, విదేశీ పౌరులు ప్రవేశించకుండా నిరోధించారు. కానీ ఇది ఏ చట్టం, ఏ నియమంలో స్పష్టంగా ప్రస్తావించలేదు. ఇప్పుడు ఈ నిబంధన చట్టంగా అమలులోకి వచ్చే అవకాశం ఉంది. ఇది వలస ప్రక్రియను మరింత కఠినతరం చేస్తుందని భావిస్తున్నారు. ఒక విదేశీ యుడు నకిలీ పత్రాలను ఉపయోగించి భారతదేశంలోకి ప్రవేశిస్తే, అతన్ని దేశం నుండి బహిష్కరించడమే కాకుండా, రెండు సంవత్స రాల నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. అంతేకాదు అదనంగా, రూ. లక్ష నుండి రూ. 10 లక్షల వరకు జరిమానా కూడా విధించవచ్చు. ప్రస్తుతం, వలసలు అడ్డుకునేం దుకు విదేశీయులకు సంబంధించి నాలుగు ప్రత్యేక చట్టాలు అమలు లో ఉన్నాయి. వీటిని కొత్త సమగ్ర చట్టంలో చేర్చాలని యోచిస్తున్నా రు. ఈ కొత్త నియమాలు 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్, 2025' కింద వస్తాయి. దీని కింద, పాత చట్టాలను విలీనం చేయడం జరుగుతుంది. విదేశీయుల చట్టం, 1946, పాస్‌పోర్ట్ చట్టం, 1920, విదేశీయుల రిజిస్ట్రేషన్ చట్టం, 1939 మరియు ఇమ్మిగ్రేషన్ (కెరీర్ లయబిలిటీ) చట్టం, 2000. కొత్త చట్టం అమలు తర్వాత, ఈ నాలుగు పాత చట్టాలను సమగ్ర చట్టాన్ని రూపొందించడానికి సవరిస్తారు. తద్వారా విదేశీ పౌరుల పర్యవేక్షణ మరియు దేశ భద్రతను బలోపేతం చేయవచ్చు. ప్రస్తుతం భారతదేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారికి గరిష్టంగా ఐదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తున్నారు. ఒక వ్యక్తి నకిలీ పాస్‌పోర్ట్‌తో భారతదేశానికి వస్తే, అతనికి గరిష్టంగా ఎనిమిది సంవత్సరాల జైలు శిక్ష, రూ. 50,000 వరకు జరిమానా విధించడం జరుగుతుంది. కొత్త చట్టం ప్రకారం, ఉన్నత విద్య కోసం భారతదేశంలోని ఏదైనా విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందే ఏ విదేశీ విద్యార్థి అయినా వారి సమాచారాన్ని విదేశీయుల నమోదు అధికారులకు అందించాల్సి ఉంటుంది. అలాగే, విదేశీ పౌరులకు వసతి అందుబాటులో ఉన్న ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, వైద్య సంస్థలకు కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. అయితే ఒక విదేశీయుడు నిర్దేశించిన వీసా వ్యవధికి మించి భారతదేశంలో ఉండిపోతే, వీసా నియమాలను ఉల్లంఘిస్తే లేదా ఏదైనా నిషేధిత ప్రాంతాన్ని సందర్శిస్తే, వారికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రూ. 3 లక్షల వరకు జరిమానా కొన్ని సందర్భాల్లో రెండూ అనుభవించాల్సి ఉంటుంది. ఒక విదేశీ పౌరుడికి చెల్లుబాటు అయ్యే వీసా లేదా పాస్‌పోర్ట్ లేకపోతే, అతన్ని భారతదేశానికి తీసుకువచ్చే వ్యక్తి కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. అలాంటి వ్యక్తిపై ఇమ్మిగ్రేషన్ అధికారులు రూ.5 లక్షల వరకు జరిమానా విధించవచ్చు. ప్రతిపాదిత బిల్లు ప్రకారం, ఏ విదేశీ పౌరుడైనా భారతదేశంలోకి ప్రవేశించడాన్ని నిషేధించడానికి, భారతదేశం విడిచి వెళ్లమని ఆదేశించడానికి, ఒక నిర్దిష్ట ప్రాంతంలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి, అతని బయోమెట్రిక్ డేటాను నమోదు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంటుంది. ఈ కొత్త చట్టంతో, భారతదేశ సరిహద్దుల భద్రతను మరింత బలోపేతం చేయవచ్చు. అక్రమంగా ప్రవేశించేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం వల్ల దేశంలోభద్రతావ్యవస్థ మరింతప్రభావవంతంగా మారుతుంది. వీసా నిబంధనలను ఉల్లంఘించే వారిని అరికట్టవచ్చు.





సమాజంలో గొప్పగా బతకాలంటే.. ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుంది. సంప్రదాయాలు పాటిస్తూ, నియమాలకు కట్టుబడుతూ వాటిని ఎదుర్కొన్నవాళ్లు సూపర్ అనిపించుకుంటారు! మరి సోషల్ మీడియాలో నెగ్గుకురావాలంటే.. కొన్ని సూత్రాలు తెలుసుకోవాలి. వాటిని కచ్చితంగా పాటించాలి. ఏది, ఎక్కడ పోస్టు చేయాలి? ఎవరిని ట్యాగ్ చేయాలి? ఎలాంటి హ్యాష్‌ట్యాగ్ పెట్టాలి? ఈ విషయా లన్నీ తెలిస్తే సోషల్ దునియాలో మీరు అదుర్స్ అనిపించుకుంటారు.

నిద్ర లేచింది మొదలు ఎన్ని పనులున్నా.. నెట్టింట్లోకి తరచూ తొంగి చూస్తున్నాం. లెక్కకు మిక్కిలి పోస్టులు పెడుతున్నాం. లైకులొస్తే హైకూలు పాడుకుంటున్నాం. నెగెటివ్ కామెంట్లు వస్తే కుదేలవుతున్నాం. ఇలా సామాజిక మాధ్యమాల్లో నిరంతరం ఉనికిని చాటుకుంటూనే ఉన్నాం. నిద్రలో తప్ప.. ఫోన్ పక్కనపెట్టి ఓ రెండు గంటలు ఉండటం దాదాపు అసాధ్యంగా మారిపోయింది. కాస్త కఠినంగా ఉందాం అనుకున్నా.. గంట గడవకముందే ఎక్స్‌లో చిట్టిపొట్టి కబుర్లు పంచుకోవాలనిపిస్తుంది. ఇన్‌స్టా రీల్ పోస్టు చేయాలనిపిస్తుంది. అలాగని అనుకున్నవన్నీ సామాజిక మాధ్యమాల్లో పెట్టేసి పండుగ చేసుకుంటానంటే పొరపాటే! పోస్టు చేసే ముందు కాస్త ఆలోచించాలి. అప్పుడే మీరు మంచోళ్లు అనిపించుకుంటారు.

ఫ్రీగా ఫొటోలు..: పొడి పొడి మాటల్లో.. చేసే పోస్టు అంత ఆసక్తిగా ఉండదు. అదే అక్షరాలకు ఆకట్టుకునే ఫొటో జోడిస్తే ఫాలోవర్లు కచ్చితంగా ఆగి చూస్తారు, తర్వాత చదువుతారు. అయితే దొరికిన ఇమేజ్ వ్యాసానికి జత చేస్తే కచ్చితంగా ఎప్పుడో ఒకప్పుడు కాపీరైట్స్ సమస్య రావచ్చు! అందుకే సోషల్ మీడియాలో పోస్టు చేయడానికి మీరు క్లిక్‌మనిపించిన ఫొటోలకే తొలి ప్రాధాన్యం ఇవ్వండి. కాపీరైట్స్ సమస్య లేకుండా ఉచితంగా ఫొటోలను అందించే ఇమేజ్ స్టాక్ వెబ్‌సైట్లు ఉన్నాయి. వాటినుంచి ఇమేజ్‌లు డౌన్‌లోడ్ చేసుకొని వాడుకోవచ్చు. ఈ సైట్లలో విభాగాల వారీగా ఫొటోలను వెతకొచ్చు. ఈ వెబ్‌లింక్‌లు ప్రయత్నించండి. అన్నిట్లో ఒకేసారి: అందరికీ ఒకటి కంటే ఎక్కువ సోషల్ నెట్‌వర్క్‌లు ఉన్నాయి. దీంతో ఏదైనా ముఖ్యమైన సమాచారాన్ని అన్ని వేదికల్లోనూ పోస్టు చేస్తుంటారు. అప్పుడే మనం పంచుకున్న విషయం ఎక్కువమందికి చేరుతుంది. అయితే, ఒక పోస్టును ఒక్కోదాంట్లో వేరుగా పోస్టు చేయాలంటే కష్టమే! అయితే, కొన్ని సంస్థలు ఆటోసింక్ సదుపాయాన్ని అందిస్తున్నాయి. అయినప్పటికీ అన్నిటిలోకి లాగిన్ అయ్యి పోస్టు చేయడం కాస్త చికాకే! ఒక్కదాంట్లో పోస్టు చేసినా, అన్నిట్లో అప్‌డేట్ అయితే ఎంత బాగుంటుంది కదా! 'పోస్ట్ ప్లానర్'తో ఇది సాధ్యమే!! 'సోషల్ మీడియా' విభాగంలోకి వెళ్లి ఏయే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు వాడుతున్నారో వాటిని ఎనేబుల్ చేయాలి. అప్పుడు ఏ ఒక్కదాంట్లో మీరు పోస్టు చేసినా, అన్ని ప్లాట్‌ఫామ్స్‌లోనూ అప్‌డేట్ అవుతుంది. మొబైల్ యాప్, వెబ్ సర్వీసుగా దీన్ని వాడుకోవచ్చు. www.postplanner. com లింక్ ద్వారా ఈ సేవలు పొందొచ్చు. హ్యాష్‌ట్యాగ్స్..: సోషల్ మీడియాలో చురుకైనవారికి హ్యాష్‌ట్యాగ్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సామాజిక మాధ్యమాల్లో ట్రెండింగ్ అంశాల్ని వెతికి పట్టేందుకు ఇవే ఆధారం. అయితే, సరైన హ్యాష్‌ట్యాగ్ పెట్టడమూ ఓ కళే. ఇందుకోసం https://www.veed.io/tools/script-generator/hashtag-generator లింక్‌లోకి వెళ్లండి. కంటెంట్ కీవర్డ్ ఎంటర్ చేసి ఆకర్షణీయమైన హ్యాష్‌ట్యాగ్స్‌ని పొందొచ్చు. ఇది వెబ్ సర్వీస్ రూపంలో మాత్రమే కాదు, యాప్‌గానూ అందుబాటులో ఉంది. ఆండ్రాయిడ్ యూజర్లు గూగుల్ ప్లే నుంచి https://hashtagify. app లింక్‌తో దీనిని ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. ఇవీ పాటించండి: 'స్పామ్'లా ఊసులాడొద్దు. అంటే.. ఇతరులు పంపింది పదే పదే రీషేర్ చేయొద్దన్నమాట. అలాచేస్తే విసుగొచ్చి మిమ్మల్ని బ్లాక్ చేసే అవకాశం లేకపోలేదు. ఎక్కువ హ్యాష్‌ట్యాగ్‌లు వాడొద్దు. అంశానికి ఉన్న ప్రాధాన్యం ఆధారంగా ఒకటో, రెండో పెట్టడం మంచిది. ఎక్కువ ట్యాగ్‌లు పెడితే మీ పోస్టు మీరు ఆశించిన వారికి చేరకపోవచ్చు.. అసభ్య పదజాలం, నెగెటివ్ వ్యాఖ్యానాలు వాడటం వల్ల మీ విలువను మీరే దిగజార్చుకున్నట్టు అవుతుంది. అశ్లీల ఫొటోలు, దృశ్యాలకు చోటు లేకుండా చూడాలి. ఎక్కువమంది ని ట్యాగ్ చేయొద్దు. వారికి తెలియజెప్పకుండాఅస్సలుట్యాగ్ చేయొద్దు. అక్షరాలను విరిచేసి, పదాలను కుంచించి టెక్స్ట్ చేయడం అర్థవంతమైన భాష అనిపించుకోదు. మీదైన రచనా శైలిని ప్రదర్శించేలా పోస్టింగులు ఉంటే బాగుంటుంది. అప్పుడే సోషల్ మీడియాలో ప్రత్యేక ముద్ర వేయొచ్చు.



భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శనివారం బంజారా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఇల్లందు క్రాస్ రోడ్ లో గల కార్తీక వనంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కలెక్టర్ ను బంజారా సాంప్రదాయం ప్రకారం బంజారా ఉద్యోగులు సంప్రదాయం పద్ధతిలో తలపాగా చుట్టి ఎద్దుల బండి పై వేదిక వద్దకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ సంపత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారా , వింతి కార్యక్రమాలను నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. సంత్ సేవాలాల్ తన బోధనల ద్వారా బంజారా జాతి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. తండాల నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. హింస, మత్తు, ధూమపానాలకు దూరంగా ఉండాలని హితువు పలికి యావత్ ప్రజానీకానికి ఆదర్శంగా నిలిచారని, బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి అని, దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపించిన మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి తో కృషి చేశారని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో మనమందరం పయనించి ఆయన ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో లో జిల్లా,వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఎస్ రవిబాబు, జి జి హెచ్ ఆర్ ఎం ఓ రమేష్ , బంజారా వైద్యులు , వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు .

# మిర్చి రైతుకు నష్టాల ఘాటు

**గతేడాది కన్నా క్వింటాలుకు రూ.10 వేల తగ్గుదల**

**వారం రోజుల్లో రూ.3 వేల క్షీణత**

**చోద్యం చూస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**



గుంటూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: గిట్టుబాటు ధర రాక, ఇళ్లల్లో నిల్వ చేసుకునేందుకు అవకాశం లేక ఈ ఏడాది మిర్చి రైతులు అల్లాడుతున్నారు. ఎకరాకు లక్షన్నర రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి అవుతోంది. 15 క్వింటాలు కూడా దిగుబడి రావడం లేదు. గిట్టుబాటు ధర లభించకపోవడం లేదు. దీంతో, తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది ఫిబ్రవరిలో క్వింటాలుకు రూ. 18 వేల నుంచి రూ. 20 వేల వరకు ధర పలికింది. ప్రస్తుత ఏడాది రూ. 9 వేలకు నుంచి రూ. 13 వేల మించి ధర లభించడం లేదు. గత వారం రోజుల్లో క్వింటాలుకు రూ. 3 వేలు తగ్గింది. అయినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. వాణిజ్య పంటల్లో పొగాకు, తేయాకు, పసుపు తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తోంది. మిర్చికి మాత్రం ప్రకటించడం లేదు. దీంతో, వ్యాపారుల దాయాదక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తోంది. 2018 నుంచి 2023 వరకు ధరలు మెరుగ్గా ఉన్నాయి. గత ఐదేళ్లలో సగటు ధర రూ. 18 వేలకు తగ్గలేదు. గరిష్టంగా రూ. 27 వేల వరకూ పలికింది. గతేడాది నుంచి ధరల తగ్గుదల ప్రారంభమైంది. గతేడాది కనీస ధర రూ. 12 వేల గరిష్ట ధర రూ. 20 వేల వరకు వచ్చింది. ప్రస్తుత ఏడాది కనీస ధర రూ. 9 వేలు, గరిష్ట ధర రూ. 13 వేలు మాత్రమే వస్తోంది. తేమ శాతం, తాలు సాకులు చూపి ధరను రూ. 7 వేలకు కూడా తగ్గించేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఎగుమతులు లేవని చెబుతున్న వ్యాపారులు రోజుకు లక్ష టిక్కిలు వచ్చినా కొనేస్తున్నారని, తాము పండించిన సరుకు అంతా ఎటుపోతుందోనని ప్రశ్నిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో రిటైల్ ధర కిలో రూ. 200 నుంచి రూ. 220 వరకు పలుకుతుండడాన్ని వారు గుర్తు చేస్తున్నారు. వారం రోజులుగా యార్డుకు సగటున రోజు 90 వేల నుంచి లక్ష టిక్కిల వరకు సరుకు వస్తోంది. ధరల తగ్గుదలపై రైతులు జిల్లాలోని ప్రజాప్రతినిధులపై రైతులు ఒత్తిడి తేగా, స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని రైతులను ఆదుకోవాలని సిఎం చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల టిడిపి ఎంపిలు, ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకులు లావు శ్రీకృష్ణదేవరాయలు ఢిల్లీలోని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్‌ను కలిశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం ప్రతిపాదించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని, మొత్తం కేంద్రమే భరించాలని ఎంపిలు కోరారు. ఈ అంశంపై ఇంతవరకూ కేంద్రం నుంచి స్పందన లేదు. తక్షణం క్వింటాలుకు రూ. 12 వేలు తగ్గకుండా మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం కింద సాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. కేంద్రం ఇంతవరకు సానుకూలంగా స్పందించకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 15 వేలు ప్రకటించాలని వారు కోరుతున్నారు.

# నెక్స్ట్ కొడాలేనా



విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: వైసీపీ నేతలు వరసగా అరెస్ట్ అవుతున్నారు. తాజాగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ తో మరో టాపిక్ ఏపీలో నడుస్తుంది. తర్వాత ఎవరు? తెలుగుదేశం పార్టీకి బలమైన ప్రాంతంగా ఉన్న కృష్ణా జిల్లాలో వల్లభనేని వంశీ పార్టీని ధిక్కరించి చంద్రబాబు కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడమే కాకుండా, లోకేష్ పై సయితం అనేక వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఇక వల్లభనేని వంశీపై రెండు కేసులు నమోదు చేసిన పోలీసులు ఆయనను ఈ రోజు తెల్లవారుజామున పోలీసులు హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. మరోవైపు వల్లభనేని వంశీ అరెస్ట్ తర్వాత నెక్స్ట్ అరెస్ట్ ఆ వైసీపీ నేత వైపు అన్ని వేళ్లూ చూపుతున్నాయి.టీడీపీ టార్గెట్ లో కొడాలి నాని ప్రధానంగా ఉన్నారు. కొడాలి నానిని కూటమి మొన్నటి ఎన్నికల్లో తొలిసారి ఓడించింది. టీడీపీలో ఎదిగిన కొడాలి నాని తర్వాత వైసీపీలోకి మారిపోయారు. వల్లభనేని వంశీ తరహాలోనే చంద్రబాబు, లోకేష్ ఆయన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత విమర్శలకు దిగారు. దీంతో పాటు అమరావతి రైతులు యాత్రగా బయలుదేరి గుడివాడ కు వచ్చినప్పుడు అక్కడ జరిగిన అల్లర్లతో కూడా ఆయన టీడీపీ అధినాయకత్వానికి కంటగింపుగా తయారయ్యారు. బాలకృష్ణ నుంచి ఎవరినీ వదిలిపెట్టకుండా విమర్శలు చేసే కొడాలి నాని ఎన్నికల్లో ఓటమి నాటి నుంచి ఎక్కువ సమయం హైదరాబాద్ కే పరిమితమయ్యారు. జైలు శిక్ష ఎన్నేళ్లు పడుతుందంటే? కార్యకర్తలు, నేతల ఒత్తిడితో... గుడివాడకు అప్పుడప్పుడూ వచ్చిపోతున్నారు. ఆయనపై కూడా అనేక కేసులు నమోదయ్యాయి. ఆయన అనుచరులను అరెస్ట్ చేశారు. కొడాలి నాని ప్రధాన అనుచరులను ఇటీవల అరెస్ట్ చేయడంతో నాని అరెస్ట్ కూడా త్వరలోనే ఉంటుందని అందరూ భావించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో టీడీపీ కార్యకర్తలు కూటమి ప్రభుత్వం తొలుత వల్లభనేని వంశీ, కొడాలి నానిలపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. వారిని అలా వదిలిపెడితే ఎలా ఊరుకుంటామని అధినాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు కొడాలి నాని వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు వ్యవహరించిన తీరుతో టీడీపీ నేతలు కూడా ఆగ్రహంగా ఉన్నారు. కొడాలి నానిని కంట్రోల్ చేయాలని అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేతలు చెబుతూనే ఉన్నారు. . ఇప్పుడు వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేయడంతో నెక్స్ట్ టార్గెట్ కొడాలి నాని అంటూ సోషల్ మీడియాలో హోరెత్తిపోతుంది. కొడాలి నాని కూడా ప్రస్తుతం హైదరాబాద్ లోనే ఉన్నారు. కొడాలి నానిని తొలిసారి ఓడించి ఊపుమీదున్న టీడీపీ నేతలు ఆయనను అరెస్ట్ చేసి తమ సత్తా ఏంటో చూపాలని భావిస్తున్నారు. వైసీపీ హయాంలో అనేక మంది కొడాలి నాని చేతిలో ఇబ్బందులు పడ్డారు. వారి చేత ఇప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఫిర్యాదులు అందిన వెంటనే కొడాలి నానిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుంటారన్న వార్తలు వస్తున్నాయి. అయితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని టీడీపీ అగ్రనాయకత్వం చెబుతున్నా కొడాలి నానీ గెట్ రెడీ అంటున్నారు తెలుగు తమ్ముళ్లు.

# తునికాకు సేకరణకు టెండర్లను ఆహ్వానించాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి : బూడిద గణేష్**



మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: తునికాకు సేకరణకు టెండర్లను ఆహ్వానించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్ చేశారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో మంథని అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ అడవి ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న గ్రామాలలోని ఆదివాసులు గిరిజనులు దళితులు బడుగు బలహీన వర్గాల ప్రజలకు వేసవికాలంలో రెండవ పంటగా పరిగణించబడుతున్న తునికాకును సేకరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు పేద వర్గాల ప్రజానీకానికి వేసవికాలంలో ఆర్థికంగా ఊరటానిస్తున్న తునికాకు సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి తునికాకు సేకరణకు టెండర్లను ఆహ్వానించి తునికాకు సేకరణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రసాద్ కిష్టయ్యలు పాల్గొన్నారు.

# సామాజిక సంఘసంస్కర్త సేవాలాల్

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: సామాజిక సంఘసంస్కర్త సంతు సేవాలాల్ మహారాజ్ అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని కోతి రాంపూర్ లోని చౌరస్తాలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రవణ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం నిర్వహించిన సేవాలాల్ మహారాజు 286వ జయంతి ఉత్సవాలలో ఆయన మాట్లాడుతూ గిరిజనులు సంచార జీవనం కాకుండా, స్థిర నివాసం ఏర్పరచుకొని అభివృద్ధిలో ముందుకు వెళ్లే విధంగా కృషిచేసిన మహానీయుడని అన్నారు. మూఢనమ్మకాలను సామాజిక రుగ్మతలను రూపుమాపాలని కృషిచేసిన వ్యక్తి సేవాలాల్ మహారాజ్ అని తెలిపారు వ్యవసాయం విద్యతో విజ్ఞాన సమాజంలో ముందుకెళ్లాలని మార్గదర్శనం చేసిన చైతన్య శీలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రవణ్ నాయక్, ప్రేమ్ నాయక్,రాజ్ కోటి, జేరిపోతుల వాసు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రమణారెడ్డి మరియు ప్రకృతి వైద్య నిపుణురాలు, క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ సహకారంతో తేది.17-02-2025 సోమవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు కల్వచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా యాదవ్ సంఘ భవనం నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిబిరంలో కంటి చూపులో లోపాలున్న వారికి డాక్టర్లచే పరీక్ష చేయించి వారిలో మోతే బిందు (కంటిలో శుక్లాలు) ఉన్నవారిని గుర్తించి ఆపరేషన్ అవసరమైన వారిని వెంటనే రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉ ఆపరేషన్ చేయించడం జరుగుతుంది. కావున రామగిరి మండల ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ కంటి ఆపరేషన్ కి వచ్చి వారు తమ వెంట ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డ్ ,మొబైల్ ఫోన్, బ్లాంకెట్ వెంట తీసుకొని రాగలరు మరియు రక్త పరీక్షల నిమిత్తము 220 రూపాయలు తెచ్చుకోగలరని కోరారు. మరిన్ని వివరాలకు గంట వెంకటరమణ రెడ్డి 9849655990, డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ 9014255745 లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్, సభ్యులు తీగల శ్రీధర్ ,మేకల మారుతి యాదవ్ పాల్గొన్నారు.

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటి చేస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత శ్రీ వుట్కూరి నరేందర్ రెడ్డి కి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలంగాణ ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం తెలియజేసింది. తెలంగాణ ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ శ్రీ నరేందర్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను జనాభా ఆధారంగా SC లకు 18 శాతం రిజర్వేషన్ పెంపునకు కృషి చేసి భర్తీ చేయిస్తానని, ఎస్టి లకు 10 శాతం ఉండేటట్లు బ్యాక్ లాగ్ మాట్లాడుతూ నరేందర్ రెడ్డి విద్యాసంస్థలలో ఎంతో మంది ఎస్.సి, ఎస్.టి విద్యార్థులు అత్యున్నత విద్యను అభ్యసించి ఉన్నతంగ స్థిరపడ్డారన్నారు. ఒక విద్యావేత్త చట్ట సభలలో ఉంటే శుభసూచకమన్నారు. కావున ఎస్.సి, ఎస్.టి వర్గాల ఉద్యోగులు, పట్టభద్రులు శ్రీ వుట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి శక్తి వంచన లేకుంగా కృషి చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం సభ్యులు జి. శంకర్, బి. రాజు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ, ప్రజలు సహకరించాలి

## ఈడీఎం సైదేశ్వర రావు




భద్రాద్రి/కొత్తగూడెం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: కొత్త రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ అని ప్రజలు సహకరించాలని ఈడీఎం సైదేశ్వర రావు అన్నారు. ఈఎస్డి కమిషనర్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు కొత్తగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డ్ సేవ, మీ సేవ కేంద్రాల పనితీరును పరిశీలించడానికి శనివారం ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు, టీజీటీఎస్ డి ఎం రఘు పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మీసేవ ఆపరేటర్లందరూ వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రజల వద్ద నుండి అదనపు రుసుములు వసూలు చేయకూ డదని, మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిర్ణీత రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మీసేవ కేంద్రాలలో ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1100 కి ఫోన్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వారు మీ సేవ కేంద్రాల్లో ప్రజలతో కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల్లో సవరణలు నిరంతర ప్రక్రియ అని అందరూ సహకరించాలని కోరారు.

# లక్ష వృక్షార్చన పోస్టర్ ఆవిష్కరించిన: పెద్ది



నర్సంపే, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: తెలంగాణ రాష్ట్ర సాధకుడు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా ఈనెల 17న గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రూపకర్త మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ పిలుపుమేరకు వృక్షార్చన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర స్వయం పాలకుడు,తెలంగాణ సాధకుడు,తెలంగాణ ప్రజలందరి అస్తిత్వానికి ప్రతీకైనటువంటి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన శుభ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుంది అని అన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా లక్ష వృక్షాక్షణ నాటే కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని కోరారు. తెలంగాణ పల్లెలన్నీ వచ్చదనంతో మురిసేటట్టుగా, ఆనాడు తీరొక్క చెట్టు పెట్టి,హరితహారాన్ని ప్రపంచంలోనే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినటువంటి వ్యక్తిగా కెసిఆర్ కొనియాడారు. నర్సంపేట నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మూడు సంవత్సరాలు హరిత మిత్ర అవార్డ్స్ ఈ నియోజకవర్గ ప్రజలు సాధించారని వివరించారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో హరితహారం కార్యక్రమం ద్వారా 8.5 పర్సంటేజ్ గ్రీనరీ పెంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, నియోజకవర్గ యువనాయకులు సుంకరి సంతోష్ రెడ్డి,జమల్ హరిత సేన డివిజన్ కో ఆర్డినేటర్ సధిరం వినయ్ భాస్కర్,పట్టణ టిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్, బోడ మురళి నాయక్,మాజీ సర్పంచ్ లావుడ్య తిరుపతి, గండు శ్రీధర్,పొగాకు బాలకృష్ణ, రుదీర్,నల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కోసం రైతులెవరు ఆందోళన చెందొద్దు

## అధికారులతో మాట్లాడి యూరియా తెప్పిస్తున్నా
## పెగడపల్లి పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి రమణారావు



పెగడపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి పిఏసిఎస్ పరిధి రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందొద్దని, అధికారులతో మాట్లాడి యూరియా కోటాను తెప్పిస్తున్నానని పెగడపల్లి పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి రమణారావు శనివారం తెలిపారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో గల పిఏసిఎస్ ఎరువుల గోదాంను చైర్మన్ రమణారావు శనివారం పరిశీలించి, రైతులతో యూరియా కొరత గురించి వివరించారు. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చిలుముల రాంచందర్ తో మాట్లాడి యూరియా కొరతను తీర్చాలని చైర్మన్ రమణారావు కోరుతూ వెంటనే నలభై టన్నుల యూరియాను పెగడపల్లి పిఏసిఎస్ కు పంపాలని కోరారు. వెంటనే స్పందించిన వ్యవసాయ శాఖ అధికారి ఆదివారం సాయంత్రం వరకు యూరియాను పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పెగడపల్లి పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి రమణారావు మాట్లాడుతూ రైతులు అవసరం మేరకే యూరియాను తీసుకెళ్లాలని, అనవసరంగా తీసుకెళ్లి యూరియా కొరత సృష్టించొద్దని సూచించారు. ఈ రబీ సీజన్లో 600 టన్నుల యూరియా కోటా మంజూరు ఉ ఒడగా, 320 టన్నుల యూరియాను మాత్రమే పెగడపల్లి పిఏసిఎస్ కు అధికారులు పంపారని, వచ్చిన యూరియాను రైతులకు పంపిణీ చేశామని, మిగిలిన యూరియా కోసం అధికారులను ఒప్పించి తెప్పిస్తున్నామని, ఎప్పుడు యూరియా వస్తే అప్పుడు వెంటనే రైతులకు పంపిణీ చేస్తున్నామని ఈ సందర్భంగా రమణారావు తెలిపారు.

# బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్

## పెగడపల్లిలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



పెగడపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాజారాంపల్లి, ఏడు మోటలపల్లి గ్రామాల తండాలలో బంజారాలు (లంబాడి) గిరిజన తండాలలో బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి తహసీల్దార్ రవీందర్ నాయక్ గిరిజన నాయకులు మాజీ సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, అజ్మీర అంజి నాయక్, నగావత్ తిరుపతి నాయక్, త్యారాలాల్ , రాజేష్ నాయక్, శేఖర్ నాయక్, లంబాడి వాసులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, నాయకులు కడారి తిరుపతి, చెట్ల కిషన్, తోట మల్లేశం, మిట్టపల్లి రాజేందర్ రెడ్డి, మంద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో వసతులు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ / భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సౌకర్యాలు కల్పన ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతులు తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, విద్యా, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, ప్రణాళిక, ఎస్సి, బిసి, మైనారిటీ, కెజిబివి, సాంఘిక సంక్షేమ, జ్యోతిబా పూలే సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖల వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పనపై ఇచ్చిన అధికారులు అందచేసిన ప్రతిపాదనలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరమ్మతులు, సౌకర్యాలు కల్పనపై అందచేసిన ప్రతిపాదనలకు సమగ్ర నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన వసతులుకల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకోవడానికి అవసరమైన వసతి, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. వసతి గృహాల్లో త్రాగునీరు, శౌచాలయాలు, మరమ్మతులు, ప్రహరీ నిర్మాణం, హై మాస్ట్ విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అన్ని వసతి గృహాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని, కమిటీలు క్రమం తప్పక ఆహార నాణ్యతను పరిశీలించాలని సూచించారు. అలాగే మండల ప్రత్యేక అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు క్రమం తప్పక వసతి గృహాలల్లో మెనూ అమలును తనిఖీలు చేస్తూ విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులు వెలకట్టలేని సంపద అని తెలిపారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు పెట్టొద్దని, వేసవిలో త్వరగా పాడై పోయే అవకాశం ఉందని ఎప్పటి కపుడు తాజా ఆహారాన్ని పెట్టాలని సూచించారు. సౌకర్యాలు, మరమ్మతులు ప్రతిపాదనలు సిపిఓకు అందచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యాశాఖ అధికారి రాజేందర్, సిపిఓ బాబురావు, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, బీసీ,ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునీత, గిరిజన సంక్షేమ శాఖ అకడమిక్ మోనిటర్ రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

# వల్లభనేని వంశీ స్థానంలో సుంకర పద్మశ్రీ



విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: గన్నవరం నియోజకవర్గం విషయంలో జగన్మోహన్ రెడ్డి మాస్టర్ ప్లాన్ తో ఉన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి వల్లభనేని వంశీ మోహన్ గన్నవరం నియోజకవర్గానికి దూరంగా ఉన్నారు. ఆయన విదేశాలకు వెళ్లిపోతారని కూడా ప్రచారం నడిచింది. అయితే తాజాగా ఆయన అరెస్ట్ అయ్యారు. ఆయనపై కేసుల మీద కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ఈ తరుణంలో ఆయన జైలు నుంచి ఎప్పుడు బయటకు వస్తారో తెలియని పరిస్థితి. అందుకే గన్నవరం నియోజకవర్గ బాధ్యతలను వేరే నేతకు అప్పగించాలని జగన్మోహన్ రెడ్డి డిసైడ్ అయినట్లు సమాచారం. అయితే ఆ నియోజకవర్గంలో కమ్మ సామాజిక వర్గం అధికం. అందుకే అక్కడ కమ్మ నేత కోసం జగన్ అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తరుణంలో ఓ మహిళ నేతపై ఆయన ఫోకస్ పెట్టారు. ఆమెను తెచ్చి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. 2009 ఎన్నికల్లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వల్లభనేని వంశీ మోహన్. జూనియర్ ఎన్టీఆర్ తో పాటు నందమూరి హరికృష్ణ ప్రోత్సాహంతో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేశారు. కానీ ఓటమి పలకరించింది. అటు తరువాత గన్నవరం నియోజకవర్గంపై ఫుల్ ఫోకస్ పెట్టారు. 2014 ఎన్నికల్లో గన్నవరం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 2019లో మరోసారి గెలిచారు. కానీ కొద్ది రోజులకే వైసీపీలోకి ఫిరాయించారు. అయితే ఈ ఎన్నికల్లో పోటీ చేసి దారుణంగా ఓడిపోయారు. ప్రస్తుతం వైసీపీకి అక్కడ బాధ్యుడు లేకపోవడం లోటు. గన్నవరం.. కమ్మ సామాజిక వర్గం ప్రాబల్యం ఉన్న నియోజకవర్గం. అందుకే అక్కడ బలమైన నేతను బరిలో దించాలని జగన్ భావిస్తున్నారు. వాస్తవానికి ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీకి అక్కడ అభ్యర్థి అవసరం అయ్యారు. రకరకాల పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే వల్లభనేని వంశీ టిడిపి నుంచి వైసీపీలోకి ఫిరాయించడంతో.. అప్పటివరకు అక్కడ వైసిపి బాధ్యతలు చూసిన యార్లగడ్డ వెంకట్రావు టిడిపిలోకి వచ్చారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు వంశీ సైతం పెద్దగా పట్టించుకోకపోవడంతో వైసీపీకి ఇన్చార్జ్ అవసరం అయ్యారు. ప్రస్తుతం వైసీపీలోసీనియర్ నేతలు ఎవరూ లేరు. యార్లగడ్డ వెంకట్రావు టిడిపిలో చేరి ఎమ్మెల్యే అయ్యారు. అయితే ఇప్పుడు వల్లభనేని వంశి స్థానంలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేత అవసరం. ఇటువంటి తరుణంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నేత సుంకర పద్మశ్రీ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆమె సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ వచ్చారు. పీసీసీ పీఠం ఆశించారు. కానీ షర్మిల దక్కించుకోవడంతో ఆమెకు నిరాశ ఎదురయింది. ప్రస్తుతం పీసీసీ ఉపాధ్యక్షురాలు గా ఉన్నారు. కానీ షర్మిల తో విభేదించి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. త్వరలో ఆమె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని ప్రచారం నడుస్తోంది. గన్నవరం ఇంచార్జ్ బాధ్యతలను అప్పగిస్తానని జగన్ ఆమెకు హామీ ఇచ్చినట్లు సమాచారం. ఆమె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక లాంఛనమేనని తెలుస్తోంది.

# మామూళ్ళు ఇవ్వాలని వేధింపులకు గురి చేస్తున్నారంటూ వ్యక్తి ఆత్మహత్యాయత్నం



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: మామూలు ఇవ్వనందుకు తన లారీపై కేసు నమోదు చేసినట్టు ఆరోపిస్తూ పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ కు చెందిన లారీ ఓనర్ అనిల్ గౌడ్ విద్యుత్ తీగలు పట్టుకొని ఆత్మహత్యాయ త్నానికి ప్రయత్నించాడు. వివరాల్లోకి వెళ్ళితే బసంత్ నగర్ కు చెందిన అనిల్ గౌడ్ లారీని ఆర్టీఏ అధికారులు పట్టుకొని జిల్లా కేంద్రంలోని దందా స్వయంగా చేసుకోవచ్చని లేనియెడల కేసు బుక్ చేస్తామని సదరు అధికారి బెదిరించినట్లు వాపోయాడు. నెలకు ఒక్కో లారీకి రూ. 8 వేల చొప్పున వసూళ్లు చేస్తున్నట్లు ఆయన ఆరోపించాడు. దీంతో విసుగు చెందిన ఆయన ఆర్టీఓ కార్యాలయం వద్ద నున్న తన లారీపైకి ఎక్కి నిరసన తెలుపుతూ విద్యుత్ తీగలు పట్టుకుని చనిపోతానని బెదిరింపులకు గురి చేశాడు. దింతో అప్రమత్తమైన అధికారులు ఆయనను శాంత పరిచి కిందకు దింపి బతుకుజీవుడా అంటూ ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు కూడా మానవత్వం మరిచి లంచం పేరుతో ఇలా వేధింపులకు గురి చేయడం సరికాదంటూ అక్కడికి వచ్చిన వారు పేర్కొనడం గమనార్హం. వేలల్లో జీతాలు తీసుకునే ఆధికారులు కష్టపడి పని చేసుకునే కార్మికుల రక్తాన్ని కూడా వదలక పోవడం సిగ్గు చేటంటూ పలువురు చర్చించుకోవడం కనిపించింది. వీరి అవినీతి విషయంలో ప్రజాప్రతినిధులు స్పందించాలని, అలాగే అవినీతి శాఖ అధికారులు వివరాలు సేకరించి కేసులు నమోదు చేయాలని పలువురు కోరుతున్నారు.

యదార్థవాది తెలుగు దినపత్రిక

ఆదివారం 16-02- 2025

# రష్మికపై కన్నడిల మండిపాటు

## సొంత ఊరు చెప్పుకోవటానికి ఏంటీ సమస్య?



పుష్ప సినిమాతో నేషనల్ క్రష్ మార్క్ తెచ్చుకుంది కన్నడ బ్యూటీ రష్మిక మందన్న. 'పుష్ప-2'తో పాన్ ఇండియా క్రేజ్‌ను దాటుకుపోయింది. ఇప్పుడు సౌత్‌తోపాటు నార్త్‌లోనూ హవా కొనసాగిస్తోంది. శుక్రవారం విడుదలైన 'ఛావా'తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ముంబయిలో జరిగిన ఓ ఈవెంట్‌లో ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఆ వ్యాఖ్యలకు కన్నడిగులు రష్మికపై మండిపడుతున్నారు. "నేను హైదరాబాద్ నుంచి వచ్చాను. ఇక్కడి ప్రేక్షకులు నాపై చూపిస్తోన్న ప్రేమాభిమానాలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది" అని ఆమె అనడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ప్రస్తుతం కర్ణాటకలో దీనిపై చర్చ నడుస్తోంది.. ఆమె వ్యాఖ్యలను పలువురు కన్నడ వాసులు తప్పుపడుతున్నారు. ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. 'విరాజ్‌పేట్ రష్మిక సొంతూరు. హైదరాబాద్‌కు ఎప్పుడు వచ్చింది? ఈ విషయం మాకు తెలియలేదు..!', 'వేరే ప్రాంతాలకు వెళ్లినప్పుడు సొంతూరు గురించి చెప్పడానికి వచ్చిన సమస్య ఏమిటి?' అంటూ పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. గతంలో కన్నడిగులు ఆమెపై మండిపడ్డ సందర్భాలున్నాయి. కర్ణాటక, కొడగు జిల్లా విరాజ్‌పేటకు చెందిన రష్మిక 'కిరిక్ పార్టీ'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు రష్మిక. 'ఛలో'తో టాలీవుడ్‌కి పరిచయమైయ్యారు. ఇక్కడ వరుస విజయాలు అందుకున్న ఆమె స్టార్ హీరోయిన్‌గా జాబితాలో చేరిపోయింది. ఇప్పుడు అగ్ర హీరోల సరసన నటిస్తోంది. అంతే కాదు హిందీ పరిశ్రమలోనూ అవకాశాలు అందుకుంటోంది.




# ఓటీటీలో అకట్టుకున్న అమలాపాల్

## టీచర్ పాత్రపై పలువురి ప్రశంసలు



అమలాపాల్ కీలక పాత్రలో వివేక్ దర్శకత్వం వహించిన మలయాళ చిత్రం 'ది టీచర్'. రెండేళ్ల కిందట థియేటర్లలో విడుదలై మిశ్రమ స్పందనకు పరిమితమైంది. ఇందులో అమలాపాల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా కనిపించింది. 2022 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మొదట మిశ్రమ స్పందన వచ్చినా తర్వాత పుంజుకుని హిట్ కేటగిరీలో చేరింది. ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతుంది. ఓటీటీ ప్రేక్షకులు ఈ సినిమా విపరీతంగా ఆదరిస్తున్నారు. ఓ టీచర్ తనకు అన్యాయం చేసిన నలుగురు స్టూడెంట్స్ పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుందన్న కథా ఆచఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు వివేక్. పక్కా మలయాళం మార్క్ రివేంజ్ థ్రిల్లర్ మూవీ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. రెగ్యులర్ రివేంజ్ థ్రిల్లర్ సినిమాలకు భిన్నంగా ఈ చిత్రం ఉంటుంది. ఇందులో దేవిక అనే టీచర్ పాత్ర అమలాపాల్‌కు చక్కని ప్రశంసలు తీసుకొచ్చింది. ఊహకందని క్లైమాక్స్ సినిమాకే హైలెట్ అయ్యింది. థ్రిల్లర్, రివేంజ్ థ్రిల్లర్ జానర్ మూవీస్ ఇష్టపడే వారికి ఈ సినిమా ఎక్కువ నచ్చుతుంది. ఇందులో హకీమ్ షా, చెంబన్ వినోద్ జోష్, మంజు పిళ్లై కీలక పాత్రలు పోషించారు. దేవిక (అమలా పాల్) ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్. ఓ రోజు స్కూల్లో ఈవెంట్ తర్వాత ఆమె తిరిగి ఇంటికి వెళ్తుండగా మరుసటి రోజు తన శరీరంపై ఉన్న గాయాలు చూసి షాకవుతుంది. అసలు ఆరోజు తనకు ఏం జరిగిందో తెలుసుకోవడానికి ఓ స్టూడెంట్ ఇంటికి వెళ్లగా.. అక్కడ భయంకరమైన నిజం తెలుస్తుంది. తనకు జరిగిన అన్యాయంపై ఆమె ఎలా పోరాడింది? కట్టుకున్న భర్త వదిలేసినా అత్త ఇచ్చిన ధైర్యంతో జరిగిన అన్యాయంపై ఎలా ఫైట్ చేసింది. ఆ అన్యాయానికి పాల్పడిన నలుగురు స్టూడెంట్స్‌పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుంది అన్నది కథ.

# ఫస్ట్ సినిమాలో నటించిన హీరోనే పెళ్లి చేసుకున్న హీరోయిన్





తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషలలో వరుస సినిమాల్లో నటించి ఫేమస్ అయ్యింది. పెళ్లి తర్వాత సినిమాలకు పూర్తిగా దూరంగా ఉండిపోయింది. ఒకప్పుడు ఆమె టాలీవుడ్ క్రేజీ హీరోయిన్. అందం, అమాయకత్వం.. అంతకు మించిన అల్లరితనంతో తెలుగులో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే తన ఫస్ట్ మూవీ హీరోను ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఆ హీరోయిన్ మరెవరో కాదు.. జెనీలియా. 1987 ఆగస్ట్ 5న ముంబైలో జన్మించిన ఈ అమ్మడు తుఝే మేరీ కసమ్ (నువ్వే కావాలి రీమేక్) సినిమాతో కథానాయికగా బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో బీటౌన్ స్టార్ రితేష్ దేశ్ ముఖ్ హీరోగా నటించాడు. ఈ సినిమా సమయంలోనే ఇద్దరి మధ్య ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. వీరిద్దరు పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో సిద్ధార్థ్ నటించిన బాయ్స్ సినిమాతో సౌత్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా తర్వాత తెలుగు, తమిళంలో వరుస ఆఫర్స్ అందుకుని తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సొంతం చేసుకుంది. సిద్ధార్థ్ హీరోగా నటించిన బొమ్మరిల్లు సినిమాతో జెనీలియా క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఇందులో తన అద్భుతమైన నటనతో మెప్పించింది. పెళ్లి తర్వాత చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్న జెనీలియా ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తుంది.

# రూ.100 కోట్ల బడ్జెట్‌లోకి వెళ్లిన తండేల్



యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం తండేల్. ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 07 ఈ మూవీ భారీ అంచనాల మధ్య రిలీజ్ అయింది. ప్రస్తుతం పాజిటివ్ టాక్ తో దూసుకెళ్తోంది. విడుదలైన రెండు రోజుల్లోనే దాదాపు రూ.41కోట్లకు పైగా వసూలు చేసి రికార్డు నమోదు చేసింది మూవీ. అయితే తాజాగా 8 రోజుల్లోనే ఈ మూవీ రూ. 95.20 కోట్ల వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుంది. ఈ వీకెండ్ లోనే రూ. 100 కోట్లు కొల్లగొడుతుందని చిత్ర యూనిట్ అంచనా వేస్తోంది. దీంతో చైతూ రూ. 100కోట్ల క్లబ్ లోకి చేరనున్నట్లు సమాచారం అందుతోంది. ఇక ఈ సినిమాను గీత ఆర్ట్స్ బ్యానర్ పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించారు. ఇక ఈ మూవీలో డీ గ్లామర్ లుక్ లో చైతూ, సాయి పల్లవి కనిపించారు. చాలా సన్నివేశాల్ని ఎండలో, వానలో, సముద్రంలో 30 రోజులపాటు రాత్రింబవళ్లు కష్టపడి ఈ చిత్రం షూటింగ్ చేశారట. అందుకే సినిమాలో సముద్రం సన్నివేశాలు చాలా అద్భుతంగా వచ్చాయని ఇండస్ట్రీ వర్గాలతోపాటు సినిమా చూసిన ప్రేక్షకులు చెప్తున్నారు. నాగచైతన్య కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు సమాచారం. దాదాపు రూ.90 కోట్లతో ఈ సినిమా రూపొందించినట్లు టాక్. అయితే ప్రస్తుతం పాజిటివ్ టాక్ తో సినిమా దూసుకెళ్తోంది. ఈ వారం వీకెంట్ పూర్తయ్యేనాటికి తండేల్ మూవీ రూ.100 కోట్ల క్లబ్ లోకి చేరుకుంటుందని సమాచారం.



# పెద్దలమాట చద్దిమూట అంటున్న కంగనా రనౌత్



'పెద్దల మాట చద్ది మూట' అనే విషయం ఇప్పుడు తనకు అర్థం అయిందని బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ కంగనా రనౌత్ అన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నారు. అంతే కాదు తాజాగా వ్యాపార రంగంలోకి అడుగు పెట్టారు. హిమాచల్‌లోని మనాలిలో కేఫ్‌ను ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "నా చిన్ననాటి కల 'ది మౌంటెన్ స్టోరీ' హిమాలయాల నడిబొడ్డున వికసించింది. ఈ కేఫ్ కేవలం భోజనం చేసే ఒక ప్రదేశం కాదు.. నా తల్లి వంట గది సువాసనలకు నిలయం" అని రాశారు. ఈ సందర్భంగా నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన చిన్నతనాన్ని, తన మాతృమూర్తి చెప్పిన మాటల్ని గుర్తు చేసుకున్నారు. 'ఒక మహిళగా ఇంటి పనులకు ఎక్కువ సమయం కేటాయించాలని అమ్మ ఎప్పుడూ చెబుతుండేది. ఊరగాయ, నెయ్యి తయారు చేయడం, కూరగాయలు ఎలా పండించాలో నేర్చుకోమని చెప్పేది. ఆ మాటల్ని పట్టించుకునే దాన్ని కాదు. అమ్మ తెలివితక్కువతనంతో చెబుతుంది అనుకునేదాన్ని. అవి నేర్చుకోవడం వల్ల ఏమీ ఉపయోగం ఉండదనుకున్నాను. దేశంలోనే చిన్న వయసులో ధనవంతురాలైన మహిళల్లో నేను ఒకదాన్ని అని అనుకునేదాన్ని. కానీ, ఆమె మాటలకు అర్థం ఏంటో ఇప్పుడు అర్థమైంది. నేను కేఫ్ ప్రారంభించాను. మా అమ్మ ఈరోజు ఎంతో సంతోషంగా ఉంది. నేను పరిణతి చెందానని, తెలివైనదాన్ని అయ్యానని అమ్మ భావిస్తోంది. పెద్దల మాట చద్ది మూట.. వారు చెప్పింది వినాలి, పాటించాలి అని ఇప్పుడు అర్థమైంది" అని కంగనా అన్నారు. వాలంటైన్స్ డే సందర్భంగా కంగనా ఈ బిజినెస్‌కు శ్రీకారం చుట్టారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.